ఆంధ్రప్రదేశ్, తెలంగాణ తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న తొలి తెలంగాణ దినపత్రిక


APTEL/2011/39851


# సామాజిక తెలంగాణ

జాతీయ దినపత్రిక

epaper.samajikatelangana.in

Published from Hyderabad | సంపుటి: 14 | సంచిక: 233 | శనివారం | 11-04-2026 | ఎడిటర్: పి.వెంకటరమణ | పేజీలు: 12 | వెల రూ. 5/-





## బెంగాల్ ఓటర్లకు బీజేపీ తాయిలాలు

- మహిళలు, నిరుద్యోగులకు నెలకు రూ. 3,000 సాయం
- ఎన్నికల మ్యానిఫెస్టోలో బీజేపీ భారీగా ఉచిత హామీలు

న్యూఢిల్లీ,

ఉచితాలకు తాము వ్యతిరేకమని చెప్పుకొనే భారతీయ జనతా పార్టీ పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటర్లను ఆకట్టుకునేందుకు భారీగా తాయిలాలు ప్రకటించింది. ప్రతి మహిళ, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3,000 చొప్పున ఆర్థిక సాయాన్ని అందచేస్తామని వాగ్దానం చేసింది. అధికారంలోకి వచ్చిన 45 రోజుల్లోపు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు 7వ వేతన సంఘాన్ని నియమిస్తామని హామీ ఇవ్వడంతోపాటు చొరబాటుదారుల పట్ల కఠిన వైఖరిని అవలంబిస్తామని వాగ్దానం చేసింది. పోలీసు శాఖసహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని కూడా బీజేపీ హామీ ఇచ్చింది.

-మిగతా 2 లో

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్

### మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ

- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీలిమిటేషన్ ను రేవంత్ నివేదిక సమర్పణ

న్యూఢిల్లీ (సామాజిక తెలంగాణ)

జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం.

-మిగతా 2 లో





## వైభవ్ దెబ్బ..
# ఆర్సీబీ అబ్బా

### హేజిల్‌వుడ్‌ను కూడా వదల్లేదుగా..!

- ఐపీఎల్ 2026లో ఆర్సీబీకి తొలి ఓటమి
- ఆర్ఆర్ చేతిలో 6 వికెట్ల తేడాతో పరాజయం
- వరుసగా నాలుగో విజయం సాధించిన ఆర్ఆర్

న్యూఢిల్లీ (సామాజిక తెలంగాణ)

ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026లో 15 ఏళ్ల కుర్రాడు వైభవ్ సూర్యవంశీ హవా కొనసాగుతోంది. ఈ సీజన్‌లో రెండోసారి అతడు 15 బంతుల్లో హాఫ్ సెంచరీ స్కోరు చేశాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో శుక్రవారం జరిగిన మ్యాచులు ఈ చిచ్చరపిడుగు విధ్వంసం సృష్టించాడు. 26 బంతుల్లో ఏకంగా 78 పరుగులు చేశాడు. హేజిల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్ లాంటి బౌలింగ్‌లోనూ ఊచకోత కోశాడు. దీంతో ఈ టోర్నీలో ఆర్ఆర్ వరుసగా నాలుగో విజయాన్ని సాధించింది. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. ఐపీఎల్ 2026లో డిఫెండింగ్ ఛాంపియన్

-మిగతా 2 లో




## నేడు ఇస్లామాబాద్‌లో
# శాంతి చర్చలు

- పటిష్టమైన భద్రత నడుమ పాకిస్తాన్ రాజధాని
- నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన
- భారీగా బందోబస్తు ఏర్పాటు

ఇస్లామాబాద్

అమెరికా-ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు

-మిగతా 2 లో



## వివాదంలో మోనాలిసా పెళ్లి

- పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు
- భర్తపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు


2

## టోల్ ప్లాజాల వద్ద ఇక నో క్యాష్ పేమెంట్స్

- అమల్లోకి కొత్త నిబంధనలు



2



## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు
# నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

హైదరాబాద్(సామాజిక తెలంగాణ)

కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు

-మిగతా 2 లో




## నేడు లేదా రేపు
# ఇంటర్ ఫలితాలు

- ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి
- రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరు

హైదరాబాద్,

తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

-మిగతా 2 లో

## 20న బీఆర్ఎస్‌లోకి
# జీవన్‌రెడ్డి

### జగిత్యాలలో భారీ బహిరంగసభ

- ముఖ్యఅతిథిగా రావాలంటూ కేసీఆర్‌కు జీవన్‌రెడ్డి విజ్ఞప్తి
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో భేటీ
- మీతో కలిసి పనిచేయాలని ఆ దేవుడే పంపాడన్న మాజీమంత్రి
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్

మర్కుక్

మాజీమంత్రి టి జీవన్‌రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరడానికి ముహూర్తం ఖరారైంది. ఈనెల 20న ఆయన గులాబీ తీర్థం పుచ్చుకోనున్నారు. అదేరోజు జగిత్యాలలో భారీ బహిరంగ సభను నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నది. శుక్రవారం హైదరాబాద్ ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను జీవన్‌రెడ్డి కలిశారు. దశాబ్దాల రాజకీయ ప్రస్థానంలో ఉన్న ఈ ఇద్దరు నేతలు, తాజా పరిణామాల నేపథ్యంలో అత్యంత ఆత్మీయంగా కలుసుకున్నారు.

-మిగతా 2 లో




## పామునైనా నమ్మొచ్చు కాని బీజేపీని నమ్మలేం : మమత

2



# అమెరికాతో ఆటలొద్దు

- ఇరాన్‌కు జేడీ వాన్స్ తీవ్ర హెచ్చరిక.
- ఇస్లామాబాద్ వేదికగా ఇరాన్-అమెరికా శాంతి చర్చలు.
- విశ్వసనీయతతో ఉండాలి, లేదంటే పరిణామాలు తీవ్రం: వాన్స్.
- పాకిస్థాన్ ప్రధాని మధ్యవర్తిత్వంలో దౌత్యపరమైన చర్చలు.
- ట్రంప్ ఆదేశాలతో రంగంలోకి వాన్స్, కుష్నర్ బృందం.

న్యూఢిల్లీ (సామాజిక తెలంగాణ)

అమెరికాతో ఆటలు ఆడాలనుకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇరాన్‌ను హెచ్చరించారు. పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించినందున శాంతి చర్చల కోసం పాకిస్థాన్‌కు వెళ్లే ముందు వాన్స్ మీడియాతో మాట్లాడుతూ అమెరికా వైఖరిని స్పష్టం చేశారు. తమ అధ్యక్షుడి ఆదేశాల మేరకు దౌత్యపరమైన చర్చలకు తాము సిద్ధంగా ఉన్నామని, ఈ సమయంలో ఇరాన్ తమతో

-మిగతా 2 లో



# అమెరికాతో ఆటలొద్దు

మొదటి తరువాయి

ఆటలు ఆడాలని చూస్తే సహించబోమని వాన్స్ స్పష్టం చేశారు. ఆరు వారాలుగా క్షిపణుల మోతతో అట్టుడికిన పశ్చిమాసియాలో యుద్ధానికి విరామం ప్రకటించిన అమెరికా టెహ్రాన్‌తో దౌత్యపరమైన చర్చలకు సిద్ధమైంది. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఉన్నత స్థాయి బృందంతో కలిసి శుక్రవారం పాకిస్థాన్ బయల్దేరారు. టెహ్రాన్‌తో చర్చల కోసం మేము సిద్ధంగా ఉన్నాం. ఇరుదేశాల మధ్య శాంతి చర్చలు సానుకూలంగా జరుగుతాయని ఆశిస్తున్నాను అని పాకిస్థాన్‌కు వెళ్లడానికి ముందు వాన్స్ పేర్కొన్నారు. టెహ్రాన్‌తో దౌత్యపరమైన చర్చల విషయమై అధ్యక్షుడు ట్రంప్ మాకు కీలకమైన సూచనలు చేశారు. ఆయన మాట ప్రకారం ఇరాన్ విశ్వసనీయతతో చర్చలు జరిపితే మేము సానుకూలంగా స్పందిస్తాం. అలా కాకుండా వారు మాతో ఆటలు ఆడాలనుకుంటే మాత్రం చర్చలకు వచ్చిన బృందం వారి మాట అస్సలు వినదు. అయితే.. మేము మాత్రం ఇరుదేశాల ప్రతినిధుల మధ్య చర్చలు సానుకూలంగా జరగడానికి ప్రయత్నిస్తాం' అని వాన్స్ వెల్లడించారు. అమెరికా, టెహ్రాన్ మధ్య ఇస్లామాబాద్ వేదికగా దౌత్యపరమైన చర్చలకు చాలా ప్రాధాన్యం ఉంది. వాన్స్‌తో పాటు స్టీవ్ విట్‌కాఫ్, జేర్డ్ కుష్నర్‌లతో కూడిన బృందం పాక్ ప్రధాని మధ్యవర్తిత్వంలో టెహ్రాన్ ప్రతినిధులుతో చర్చలు జరుపనుంది.

# బెంగాల్ ఓటర్లకు బీజేపీ తాయిలాలు

మొదటి తరువాయి

పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల కోసం సంకల్ప్ పత్ర పేరిట బీజేపీ శుక్రవారం ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేసింది. కేంద్ర హోం మంత్రి అమిత్ షా మ్యానిఫెస్టో విడుదల చేస్తూ ఇది సోనార్ బంగ్లా నిర్మాణం కోసం రోడ్డుమ్యాపుగా అభివర్ణించారు.

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

మొదటి తరువాయి

ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి. తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ .. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది. ఇక, లెబనాన్‌లోని ఇరాన్ మిత్రపక్షం హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ దాడులు మాత్రం ఆగడం లేదు. సీజ్‌÷ర్ ప్రకటన తర్వాతే అక్కడ మారణహోమం సృష్టించింది. అమెరికా–ఇరాన్ మధ్య ఉన్న అపనమ్మకం, ఇజ్రాయెల్ దూకుడు కారణంగా ఈ చర్చల్లో పురోగతిని ఆశించలేమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వైభవ్ దెబ్బ.. ఆర్సీబీ అబ్బా

మొదటి తరువాయి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు ఇదే తొలి ఓటమి కావడం గమనార్హం. 202 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రాజస్థాన్‌కు వైభవ్ సూర్యవంశీ మెరుపు ఆరంభాన్ని అందించాడు. వైభవ్ సూర్యవంశీ (26 బంతుల్లో 78 రన్స్), ధ్రువ్ జురెల్ (43 బంతుల్లో 81 రన్స్) రాణించడంతో పవర్ ప్లే ముగిసే సరికి 97/1తో నిలిచి విజయాన్ని ఖరారు చేసుకుంది. వైభవ్ సూర్యవంశీ పవర్ ప్లే ముగిసే సరికే 15 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసి.. ఆర్సీబీ నుంచి మ్యాచ్ లాగేశాడు. వైభవ్ ఔట్ అయిన కాసేపటికే హిట్‌మెయర్ (0), రియాన్ పరాగ్ (3) పెవిలియన్ చేరినా.. రవీంద్ర జడేజా సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. జురెల్‌తో కలిసి అబేధ్యమైన ఐదో వికెట్‌కు 50 బంతుల్లో 68 రన్స్ జోడించాడు. 25 బంతుల్లో 24 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ మ్యాచులో ఆర్ఆర్ 4 వికెట్లు కోల్పోయి 18 ఓవర్లలో మ్యాచ్ ముగించింది. టోర్నీలో వరుసగా నాలుగో విజయాన్ని నమోదు చేసింది. పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ భారీ స్కోరు చేసింది. ఓ దశలో 2.5 ఓవర్లలో 45/1తో భారీ స్కోరుపై కన్నేసింది. ఆ తర్వాత 94/6, 125/7తో పీకల్లోతు కష్టాల్లో పడింది. కానీ చివర్లో కెప్టెన్ రజత్ పటీదార్ (40 బంతుల్లో 63 రన్స్), ఇంపాక్ట్ ప్లేయర్ వెంకటేశ్ అయ్యర్ (15 బంతుల్లో 29 రన్స్) సత్తాచాటడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 201 రన్స్ స్కోరు చేసింది.

## నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

మొదటి తరువాయి

ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## పామునైనా నమ్మొచ్చు కాని బీజేపీని నమ్మలేం : మమత

కోల్‌కతా,ఏప్రిల్ 10



ఈశాన్య రాష్ట్రాల ప్రజల నుంచి ఓట్లను సాధించగలమన్న నమ్మకం కోల్పోయినందునే బీజేపీ అస్సాం ఎన్నికల కోసం వెలుపల నుంచి ప్రజలను తీసుకువచ్చిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శుక్రవారం ఆరోపించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని తెంతులియా వద్ద ఓ ఎన్నికల ర్యాలీలో ఆమె ప్రసంగిస్తూ బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కింద దేశంలోని అన్ని దర్యాప్తు సంస్థలు నిష్పాక్షితను కోల్పోయాయని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను బీజేపీ కొనేసిందంటూ ఆమె ఆరోపించారు. ఉత్తర్ ప్రదేశ్ నుంచి ఓ రైలు నిండా 50,000 మందిని అస్సాంకు తీసుకువచ్చారు అని ఆమె ఆరోపించారు. పామునైనా నమ్మొచ్చునేమో కాని బీజేపీని మాత్రం కాదని ఆమె విమర్శించారు.

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

మొదటి తరువాయి




ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# వివాదంలో మోనాలిసా పెళ్లి

-పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు

-భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు



**లక్నో,**

కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది. జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు. ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

మొదటి తరువాయి

కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

# 20న బీఆర్ఎస్‌లోకి జీవన్‌రెడ్డి

మొదటి తరువాయి

వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్న జీవన్‌రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి ఎంతో భావోద్వేగానికి లోనయ్యారు. కేసీఆర్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. ఈనెల 20న జగిత్యాలలో జరిగే బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రావాల్సిందిగా కేసీఆర్‌ను జీవన్ రెడ్డి ఆహ్వానించారు. 'మీతో కలిసి పనిచేయాలని ఆ దేవుడే తనను పంపాడు.. తిరోగమనంలో ఉన్న కాంగ్రెస్‌పై యుద్ధం చేయాలి' అంటూ ఎమోషన్ అయినట్టు సమాచారం. కాగా కొద్ది రోజులుగా కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై అసంతృప్తితో ఉన్న ఆయన ఇటీవల ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఆ తర్వాత బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. కేటీఆర్ ఆయనతో చర్చలు జరిపారు. గురువారం స్వయంగా జగిత్యాలకు వెళ్లి భేటీ అయ్యారు. ఈ క్రమంలో జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను కలిశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు గంగుల కమాలకర్, కొప్పుల ఈశ్వర్, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, బీఆర్ఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కె.విద్యాసాగర్‌రావు, మాజీ కార్పొరేషన్ చైర్మెన్ గ్యాదరి బాలమల్లు, మాజీ జిల్లా చైర్మెన్ వసంత తదితరులున్నారు.

# టోల్ ప్లాజాల వద్ద ఇక నో క్యాష్ పేమెంట్స్

## అమల్లోకి కొత్త నిబంధనలు

న్యూఢిల్లీ



జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల వద్ద టోల్ రుసుమును శుక్రవారం నుంచి నగదు రూపంలో చెల్లించే అవకాశం లేదని కేంద్ర రోడ్డు రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. కేవలం ఫాస్టాగ్ లేదా యూపీఐ ద్వారా మాత్రమే చెల్లింపులు చేయాలని స్పష్టం చేసింది. డిజిటల్ చెల్లింపులు చేసే అవకాశం లేని వాహనదారులకు ఇది ఇబ్బందికరమైనా.. టోల్ గేట్ల వద్ద భారీ వరుసలను తగ్గించి ప్రయాణాన్ని సులభతరం చేసేందుకు ఈ కొత్త నిబంధనను అమలు చేస్తున్నట్టు ఓ సీనియర్ అధికారి తెలిపారు. మరోవైపు ఫాస్టాగ్‌తో కాకుండా యూపీఐతో చెల్లింపులు జరిపితే 1.25 రెట్లు ఎక్కువగా టోల్ చెల్లించాల్సి ఉంటుందని నోటిఫికేషన్ తెలిపింది. ఈ నెల 1న ఫాస్టాగ్ వార్షిక పాస్ ధరను ఎన్‌హెచ్ఏఐ 2.5 శాతం పెంచడంతో దాని ధర రూ.3,075కు చేరుకొన్నది.

# శ్రీ భాషిత పాఠశాల వారి ఆధ్వర్యంలో 'చలివేంద్రాల' ప్రారంభోత్సవం

**ఆర్మూర్,ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ):** ఆర్మూర్ లోని శ్రీ భాషిత పాఠశాల ఆధ్వర్యంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రాలను శుక్రవారం ఏర్పాటు చేశారు. ఆర్మూర్ పట్టణంలో గల పాత బస్టాండ్ లో శ్రీ భాషిత పాఠశాల వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని కాటిపల్లి వెంకటరెడ్డి,ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్మన్, నూతుల నారాయణ రెడ్డి, జంబి హనుమాన్ ఆలయ కమిటీ వైస్ ప్రెసిడెంట్, బి.దేవారం సిపిఐ ( ఎం ఎల్ ) రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా చలివేంద్రాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్మూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాట్ పల్లి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ వేసవిలో త్రాగు నీటి అవసరం అత్యంత కీలకం.అందరికీ చల్లటి నీళ్లు అందించడం బాధ్యతగా భావించి, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. అంతేకాకుండా దేవారం సిపిఐ (ఎం ఎల్) ప్రసంగిస్తూ నీటి ఇబ్బందుల దృష్ట్యా ఇలాంటి చలివేంద్రాల ను ప్రారంభించడం హర్షనీయమైన విషయం. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి శ్రీ భాషిత పాఠశాల యాజమాన్యం ఆదర్శప్రాయమని వారు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో శ్రీ భాషిత పాఠశాల కరస్పాండెంట్ పోలపల్లి సుందర్ మాట్లాడుతూ మనం ఉన్నతంగా గొప్పగా నిలబడడానికి సమాజమే కారణం అని అట్టి సమాజానికి మనం కూడా ఎంతో కొంత ఉపయోగపడే విధంగా ఉండాలి అనే అభిప్రాయంతో ప్రజల ఆరోగ్యాన్ని అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ చలివేంద్రాల ను ప్రారంభించాము అని అన్నారు. వేసవికాలంలో ఎక్కువగా డి ఐ డ్రేసన్ సమస్యతో, ముఖ్యంగా పిల్లలు,వృద్ధులు బాధపడతారని అందుకే,ప్రతి ఒక్కరికి చల్లని,పరిశుభ్రమైన త్రాగునీటిని అందించడం మా బాధ్యతగా భావిస్తున్నాము అని సుందర్ తెలిపారు. ఈ కార్యక్రమం కార్పొరేట్ సామాజిక బాధ్యత లో భాగంగా శ్రీ భాషిత నిర్వహించిన సేవా కార్యక్రమం అని అన్నారు.ఆర్మూర్ లో నాలుగు ముఖ్యమైన ప్రాంతాలైన పాత బస్టాండ్,కొత్త బస్టాండ్, మామిడిపల్లి ః రోడ్ (రాజా రమేష్ థియేటర్),పెర్కిట్ బస్టాండ్ వద్ద చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి మద్దతు తెలిపిన అతిథులకు, పాఠశాల సిబ్బందికి శ్రేయోభిలాషులకు, సహకరించిన ప్రతీ ఒక్కరికి పేరుపేరునా,వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.



## ప్రైవేట్ పాఠశాలలు వద్దు -ప్రభుత్వ పాఠశాలలు ముద్దు'

**-పెద్దపల్లి గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి..**



**గద్వాల్ జిల్లా (సామాజిక తెలంగాణ దినపత్రిక ) ఏప్రిల్ 10 :** మల్దకల్ మండలంలోని పెద్దపల్లి గ్రామంలో ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని శుక్రవారం ఉపాధ్యాయులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అల్వాల శిరీష రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై బడి బయట విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు.. ఈ సందర్భంగా సర్పంచ్ అల్వాల శిరీష మాట్లాడుతూ 'ప్రైవేట్ పాఠశాలలు వద్దు-ప్రభుత్వ పాఠశాలలు ముద్దు' అని నినాదంతో ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చదివించి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శిరీష, ఉపాధ్యాయులు జయలక్ష్మి,అంగనవాడీ టీచర్లు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గురువుకు ఘన సన్మానం: శిష్యుడి గురుదక్షిణగా రాజ్యాంగ గ్రంథం

**గురువు అందించిన విద్యే శిష్యుడికి అసలైన ఆయుధం. తాను చదువుకున్న పాఠశాలలోనే ఉపాధ్యాయుడిగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన గురువును ఒక శిష్యుడు మర్యాదపూర్వకంగా కలిసి గౌరవించుకున్న ఘటన పరకాలలో చోటుచేసుకుంది.**

**ఘనంగా సన్మానించిన సీపతి రాజు**



**సామాజిక తెలంగాణ దినపత్రిక పరకాల, ఏప్రిల్ 10:** హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడిగా పనిచేసి, ఇటీవల పదవీ విరమణ పొందిన పావుశెట్టి నరసింహారాములును వారి శిష్యుడు సీపతి రాజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గురువు గారిని శాలువాతో కప్పి ఘనంగా సత్కరించి, ఆయన ఆశీస్సులు తీసుకున్నారు. శిష్యుడికి రాజ్యాంగ పుస్తకం బహుకరణ సన్మాన అనంతరం, ఉపాధ్యాయుడు నరసింహారాములు తన శిష్యుడు సీపతి రాజుకు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రచించిన 'భారత రాజ్యాంగం' పుస్తకాన్ని బహుమతిగా అందజేశారు. విద్యార్థులు దేశ చట్టాల పట్ల, రాజ్యాంగం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.?సమాజ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే: నరసింహారాములు ఈ సందర్భంగా నరసింహారాములు మాట్లాడుతూ పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు: క్రమశిక్షణే ముఖ్యం: ఉపాధ్యాయులు కేవలం చదువు మాత్రమే కాదు, విద్యార్థులలో వినయం, విధేయత, సంస్కారం మరియు మానవతా విలువలను పెంపొందించాలని సూచించారు.?ఇష్టపడి చదవాలి: విద్యార్థులు చదువును భారంలా కాకుండా, ఇష్టపడి అభ్యసించి తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.క్రీడల ప్రాధాన్యత: చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, దీనివల్ల శారీరక దృఢత్వంతో పాటు విద్యా, ఉద్యోగాల్లో మొదటి ప్రాధాన్యం (రిజర్వేషన్లు) లభిస్తుందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గురుశిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ అనుబంధాన్ని చూసి పలువురు అభినందించారు.

## గ్రామానికి 100 మంది పని చేయాలీ

**-లెక్కలు కాదు, ఫలితాలు చూపండి**

**ఉపాధి హామీపై డీఆర్డీఓ స్పష్టమైన ఆదేశాలు**





**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలో ఉపాధి హామీ పనులను డీఆర్డీఓ రఘువరన్ పర్యవేక్షించారు. వేములకుర్తి గ్రామంలో జరుగుతున్న ఎస్టీ పనులు, భర్తీపూర్ గ్రామంలో కొనసాగుతున్న పనులను పరిశీలించారు. అలాగే మండలంలో జరుగుతున్న వివో భవనాలు మరియు నర్సరీ పనులను సమీక్షించారు. తదుపరి పంచాయతీ కార్యదర్శులు, క్షేత్ర సహాయకులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో కనీసం 100 మంది కార్మికులు పనిచేయాలని, దానికి అనుగుణంగా పనుల నిర్వహణ చేపట్టాలని సూచించారు. పనుల వద్ద తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు. నర్సరీ పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేసి, వచ్చే సంవత్సరం మొక్కల నాటేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. అదేవిధంగా కొత్త పనులను గుర్తించి, సాక్ష్యాలతో ప్రతిపాదనలు పంపి వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు. లక్ష్యాలకు అనుగుణంగా పనులు నిర్వహించని క్షేత్ర సహాయకులు మరియు సంబంధిత సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తదుపరి వార్డ్ సభ్యుల శిక్షణ కార్యక్రమంలో కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రామకృష్ణ, ఏపీఓ కొమురయ్య, ఏపీఎం శంకర్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# వెంకటాపురం గ్రామంలో. ఘనంగా జరిగిన పోతురాజు విగ్రహ ప్రతిష్ట .

**..అధికంగా పాల్గొన్న భక్తులు, పరిసర ప్రాంత ప్రజలు.**

**కార్యక్రమంలో మహా అన్నదానం ఏర్పాటు.**

**గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలన్నదే ఆకాంక్ష...**

**- నిర్వాహకులు ఏరువా గోపాలరావు వెల్లడి**

**కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు .**





**తల్లాడ ఏప్రిల్ 10,సామాజిక తెలంగాణ న్యూస్ ..** పినపాక గ్రామపంచాయతీ వెంకటాపురం ఆవాస గ్రామంలో వేంచేసియున్న అంకమ్మ తల్లి ఆలయం దగ్గర శుక్రవారం ఉదయం 8.45 నిమిషాలకు పూజారి ఫణిశర్మ మంత్రోచ్చరణతో పోతురాజు విగ్రహ ప్రతిష్ట ఘనంగా జరిగింది. ఈ పోతురాజు ప్రతిష్ట కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పరిసర ప్రాంత ప్రజలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోతురాజు ప్రతిష్ట, మరియు హోమ కార్యక్రమాలలో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం జరిగిన మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.కార్యక్రమాన్ని ఉద్దేశించి అంకమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు ఎరువా గోపాలరావు మాట్లాడుతూ అమ్మవారు నాకు ఆజ్ఞాపించిందే తడవు నా స్వంత భూమి 2.కుంటలు అమ్మవారి దేవాలయ నిర్మాణానికి భూమిని దానం చేసి అమ్మవారిని ప్రతిష్టించి ప్రతి సంవత్సరం,గత మూడు సంవత్సరాలుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ,బోనాలు సమర్పించేవారుమని,ఈ క్రమంలో దైవజ్ఞుల సూచనల మేరకు పోతురాజు విగ్రహ ప్రతిష్ట చేయాలన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని తలపెట్టడం జరిగిందని.గ్రామ శ్రేయస్సుకు నేను చేసే ఈ మహాయజ్ఞంలో నన్ను అమ్మవారు ముందుకు నడిపిస్తూ,నాకు సాధ్యమైనంత మేర కార్యక్రమాలు నిర్వహించేందుకు అమ్మవారి ఆశీస్సులు నాకు తోడుగా ఉన్నాయని అందులో భాగంగానే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుర్రం శ్రీనివాసరావు,మాజీ ఎంపీటీసీ,ఏపీజీవీబీ మేనేజర్ భూక్య వీరన్న,స్థానిక నాయకులు బుష్,గ్రామ ప్రముఖులు శివరాత్రి నరసింహారావు,వెంకటేశ్వర్లు లక్ష్మణరావు,ఎరువా హనుమంతరావు,ఎరువా సీతారామయ్య,పాలెపు పుల్లయ్య,ఎరువా ప్రసాద్, ఎరువా వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు,పోలేపల్లి రామకృష్ణ,మోత్కూరీ మల్లాచారి పరిసర ప్రాంత ప్రజలు,భక్తులు తదితరులు అధికంగా పాల్గొన్నారు.

## ముదిరాజ్ నేతల ముందస్తు అరెస్ట్



**మందమర్రి ఏప్రిల్ 10 : (సామాజిక తెలంగాణ):** హలో ముదిరాజ్ ,చలో గాంధీ భవన్ ముట్టడి కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ తరలి వెళ్లకుండా శుక్రవారం మందమర్రి పట్టణానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులను స్థానిక పోలీసులు గురువారం ముందస్తుగా అరెస్టు చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. కోకో పేటలో గల భూమిపై ఉన్న ట్రస్ట్ ను రద్దు చేసి దానిని ముదిరాజ్ జాతికి అంకితం చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మత్స్యశాఖ నిధుల దుర్వినియోగం పై సమగ్ర విచారణ నిర్వహిం చాలన్నారు.ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించ కుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు అరెస్టులతో బెదిరింపులకు పాల్పడటం సరైనది కాదని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, ముదిరాజ్ ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అరెస్ట్ అయిన వారిలో పట్టణ ముదిరాజ్ సంఘం నాయకులు పెద్దలు నెల్లి రాజలింగు, కట్ల శ్రీనివాస్,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గరిగే సుమన్ ముదిరాజ్ లు ఉన్నారు.

## మత్తులో పడితే తప్పదు చికిత్స గంజాయి సేవనంపై ఇబ్రహీంపట్నం పోలీసుల యాక్షన్




**జగిత్యాల, సామాజిక తెలంగాణ జిల్లా ప్రతినిధి**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి సేవనంపై పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన పిట్ల సాయి (21)పై కేసు నమోదు కాగా, అతన్ని పట్టుకున్న పోలీసులు అతను మత్తులో ఉన్నట్టుగా అనుమానించి అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ఎస్సై జి. నవీన్ కుమార్ మరియు సిబ్బంది నూతన సాంకేతిక విధానంతో యూరిన్ టెస్ట్ నిర్వహించగా గంజాయి సేవించినట్లు సానుకూల ఫలితాలు వెలువడ్డాయి. దీంతో అతనిపై కేసు నమోదు చేసి కోరుట్ల మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అనంతరం ప్రవర్తన మార్పు కోసం కరీంనగర్‌లోని డి-అడిక్షన్ సెంటర్‌కు తరలించారు. ఇకపై పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా గంజాయి లేదా ఇతర మత్తు పదార్థాలు సేవించినట్లు అనుమానం ఉంటే సమాచారం ఇవ్వాలని, యూరిన్ టెస్ట్ ద్వారా నిర్ధారించి వారిని డి-అడిక్షన్ సెంటర్‌కు పంపిస్తామని ఎస్సై జి. నవీన్ కుమార్ హెచ్చరించారు.

## ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కి నూతన నాయకత్వం ఎంపిక.

**-బ్రాంచి కార్యదర్శి గా రంగు శ్రీను, సహాయ కార్యదర్శి గా మాదన మహేష్ ల ఎంపిక.**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
నూతన నాయకత్వానికి అభినందనలు తెలిపిన బ్రాంచి కమిటీ. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ సమావేశం గురువారం సాయంత్రం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు కామ్రేడ్ సంకె అశోక్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి అధ్యక్షులు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కొరిమి రాజ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఇట్టి సమావేశంలో సేవ్ సింగరేణి పోరు జాత కార్యక్రమం పై మరియు సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు పోరాట కార్యక్రమం గురించి చర్చ జరిగింది. అనంతరం ఆర్జీ వన్ బ్రాంచి కమిటీ కి బ్రాంచి కార్యదర్శి గా కామ్రేడ్ రంగు శ్రీను ను మరియు సహాయ కార్యదర్శి గా కామ్రేడ్ మాదన మహేష్ లను ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా యూనియన్ బాధ్యతలు స్వీకరించిన నాయకులకు ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆఫీస్ బేరర్స్ మరియు పిట్ కార్యదర్శులు అభినందనలు తెలిపారు.

## డివిజన్ సమస్యలను పరిష్కరించడంలో దూసుకు పోతున్న 21 డివిజన్ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
ఎలకలపల్లి గేట్ జి పి ప్రాంతంలోని చాలా సంవత్సరాల నుండి ఉన్న సమస్య డ్రైనేజీ నీరు పోవడానికి అవుట్లెట్ లేక ఈ ప్రాంత సంబంధించిన ఇండ్ల మురుగు నీరు అంతాఅక్కడే వచ్చి ముస్లిమ్స్ ఇంటి పక్కన ఉన్న ప్రాంతంలో చెరువును తలపించే మాదిరిగా నీరు నిలవడం తో ఆ ప్రాంతంలో ఉన్న అవుట్ లెట్ వాటర్ పోకుండా ఉండడం వల్ల ముస్లిమ్స్ కాంపౌండ్ గోడ కూలడం జరిగింది ఆ విషయం 21 డివిజన్ కార్పొరేటర్ కి కందుల స్వరూప సతీష్ కి ఈ యొక్క సమస్యను వారికి తెలియజేయడంతో వెంటనే స్పందించి సంబంధించిన మేయర్ మహంకాల్ స్వామి అన్నగారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే మున్సిపల్ సానిటేషన్ సిబ్బందికి చెప్పడంతో మున్సిపల్ సిబ్బంది స్థానిక కార్పొరేటర్ సహకారంతో జెసిబి తో ఆ ప్రాంతంలో నిల్వ ఉన్న నీరును తొలగించే విధంగా అవుట్లెట్ కాలువను ఏర్పాటుతో పాటు ఈ యొక్క సమస్యను పరిష్కారం చూపినందుకు ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్సింగ్ అన్నగారికి మేయర్ మహంకాళి స్వామి అన్నగారికి 21వ కార్పొరేటర్ కందుల స్వరూప సతీష్ మరియు బండి సాయి గారికి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

## నిరంజన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

**నిరంజన్ రెడ్డి చేసిన తప్పును ఒప్పుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పాలి**

**బిఆర్ఎస్ ఉనికి కాపాడుకోవడానికి సభ ఏర్పాటు చేశారు**

**పత్రిక సమావేశంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ నాయకులు**



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ ఏప్రిల్ (10):**
గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణ కోసం సర్వేలు చేసి గొల్లపల్లి రిజర్వాయర్ ను నిర్మించ తలపెట్టిన గత బిఆర్ఎస్ పార్టీ నేడు రిజర్వాయర్ ను నిర్మించొద్దంటూ అమాయకమైన ప్రజలతో ధర్నాలు చేయించి సభను ఏర్పాటు చేసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి దిగజారుడు రాజకీయాలు కు తెర లేపారన్నారు దిగజారుడు రాజకీయాలు మానుకొని ప్రజలకు క్షమాపణలు చెప్పి తన తప్పును ఒప్పుకోవాలని గోపాల్ పేట్ ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద సత్యశీలారెడ్డి విమర్శించారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి హయాంలో సర్వే పూర్తి అయిన గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకోవడం మీ నీతిమాలిన రాజకీయాలకు నిదర్శనమని వారు అన్నారు శుక్రవారం గోపాల్ పేట్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఉమ్మడి గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడారు. శ్రీశైలం రిజర్వాయర్ లో ఉన్న నీటిని ఎత్తిపోసుకోవడానికి మనకు ఆన్లైన్ రిజర్వాయర్లు అవసరమని గొల్లపల్లి-చీర్కపల్లి గ్రామాల మధ్యన గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మిస్తే సాగునీటికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని గత బిఆర్ఎస్ ప్రభుత్వం 21/10/2016 రోజున సర్వే నిర్వహించిన గత పాలకులు వారికి స్వలాభం చేకూరకపోవడంతో నేడు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు దొంగే దొంగ దొంగ అన్నట్లుందనీ ఓడిపోయిన మనిషి మారలేదనీ ఈ దిగజారుడు రాజకీయాలు మానుకోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందన్నారు మాజీ మంత్రి హయాంలో అన్ని పదవులు ఆయనే చేసేవాడనీ నెంబర్ 2 అని చెప్పుకొని అక్రమాలకు తిర లేపిన ఘనత నిరంజన్ రెడ్డి ది అన్నారు.అదే క్రమంలో దాదాపుకోట్ల రూపాయల ఖర్చుతో అప్పట్లో ఈ గొల్లపల్లి రిజర్వాయర్ కు సంబంధించిన సర్వే పూర్తి చేయించాడని వారు తెలిపారు ఆరోజేమో ఎవరు చేయలేదు నేనే చేశాను అని వారికి వారే పొగుడుకున్న మాజీమంత్రి నేడు నేను కాదని నీటి మాలిన మాటలు మాట్లాడుతూ దిగజారుడు రాజకీయం చేస్తున్నాడన్నారు ఏదుల రిజర్వాయర్లో భూములు కోల్పోయిన వారికి నాలుగు ఐదు లక్షలు ఇప్పించి అన్ని దొంగ హామీలు ఇచ్చి వారిని మోసం చేశాడన్నారు ఆరోజున మాజీ మంత్రి చేస్తున్న పనులకు వెనకాల చప్పట్లు కొట్టిన కొంతమంది నేడు మళ్లీ అదే మాజీ మంత్రి అండతో ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా ప్రభుత్వ భూములను నిరంజన్ రెడ్డి అనుచరులకు పట్టాలు చేయించారన్నారు కల్వకుర్తి ఎత్తిపోతలలో మొత్తం 60 ప్రాజెక్టులు ఉండగా మాజీ ముఖ్యమంత్రి వాటిని 40కి కుదించి సర్వే నిర్వహించారు అందులో 20 ఆన్లైన్ రిజర్వాయర్ల నిర్మించేందుకు అప్పుడు సర్వేలు పూర్తయ్యాయి 20 రిజర్వాయర్లలో 6 రిజర్వాయర్లు వనపర్తి నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆయకట్టుకు నీరు అందించేందుకు ఉపయోగపడతాయి అందులో గొల్లపల్లి రిజర్వాయర్ మొదటిదనీ అప్పట్లో పబ్లిక్ మీటింగ్లలో ఎన్నో మార్లు వారే చెప్పారని వివరించారు ఇక్కడ గొల్లపల్లి రిజర్వాయర్ నిర్మాణం జరుగుతుందని గ్రామాలలో బిఆర్ఎస్ నాయకులు 259 సర్వే నెంబర్లు దాదాపు 83 ఎకరాలు దొంగ పట్టాలు చేసుకుని ప్రాజెక్టు నిర్మిస్తే డబ్బులు వచ్చే విధంగా ముందస్తు ప్లాన్ తో మీ బినామీలకు పట్టా చేసిన విషయం వాస్తవం కాదా అని ప్రశ్నించారు ఇప్పుడు ప్రభుత్వం మారడంతో వారి భూములన్ని ప్రభుత్వం తిరిగి జప్తు చేసింది దానితో అదే మంటతో నేడు రైతుల దృష్టిని మళ్లించడానికి బహిరంగ సభలు ఏర్పాటు చేశారని అందులో మాజీ మంత్రి హరీష్ రావు, ఇరిగేషన్ మంత్రిగా ఉన్నప్పుడే గొల్లపల్లి రిజర్వాయర్ సర్వే పూర్తయిందని దీనిని ప్రజలు గమనించాలన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి స్వయంగా తనే వచ్చి ప్రజల అనుమతి లేకుండా ఎటువంటి ప్రాజెక్టు నిర్మాణం చేపట్టము అని తెలియజేసి తన నిబద్ధత చాటుకున్నారని వారు పేర్కొన్నారు. ఒకవేళ రైతులు కోరుకుంటే భూములు కోల్పోయిన వారికి వారికి నచ్చే విధంగా పరిహారం చెల్లించి ఆ రైతులకే సన్మానం చేసి ప్రాజెక్టు నిర్మాణం చేపడతామని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బుద్ధారం రిజర్వాయర్ నిర్మాణం కొరకు ప్రజలను ఒప్పించి వారికి తగిన పరిహారాన్ని అందించి ప్రాజెక్టు నిర్మాణం చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గోపాల్ పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంకి రమేష్ మాట్లాడుతూ ప్రజలకు అన్నదమ్ముడిలా సేవ చేస్తున్న ఎమ్మెల్యే ని పట్టుకొని నానా మాటలు అంటున్నారని పార్టీ కార్యకర్తలను కించపరుస్తున్నారని ఆయన హుందాగా మౌనంగా ఉంటున్నామని మేము చేతగాని వారిమీ కాదని ఎమ్మెల్యే ఆదేశాల మేరకే మౌనంగా ఉంటున్నామని తెలిపారు చనిపోయిన వారికి మేఘన్న అభయ హస్తం ద్వారా 5000 రూపాయలు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకున్న వారికి అన్నలా అక్కాచెల్లెళ్లకు కొత్త బట్టలు తీసుకెళ్తుంటే వారు మంచి మనసుతో దీవిస్తున్నారని అన్నారు ఆ పార్టీలో ఉన్న దొంగలు వట్టి వెధవలని చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ మంత్రి ఆనాడు సర్వే చేస్తుంటే సన్నాసుల్లా చూస్తూ నిలుచొని చప్పట్లు కొట్టారని అన్నారు మల్లన్నసాగర్ లో భూములు కోల్పోయిన వారికి 12 లక్షల రూపాయలు ఇచ్చి మా ప్రాంతంలో భూములు కోల్పోయిన రైతులకు నాలుగైదు లక్షలు ఇచ్చి మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హరీష్ రావు, నిరంజన్ రెడ్డి లు బహిరంగ సభకు ఏ ముఖం పెట్టుకొని వచ్చారని ఆయన అన్నారు పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా మొదటగా భూములు కోల్పోయిన బండరావి పాకుల గ్రామానికి వెళ్లి రావాలని ఆ గ్రామానికి వెళ్లి వచ్చే దమ్ము మీకుందా అని ప్రశ్నించారు ఎన్నో హామీలు చెప్పి మోసం చేశారని, భూమిని కోల్పోయిన రైతులు మిగిలిన పొలాలకు సాగునీరు రాకుండా చేశారని చెప్పారు వీటితోపాటు చెరువులలో గల ఒండ్రు మట్టిని కూడా అక్రమంగా గ్రామానికి ఎటువంటి నిధులు ఇవ్వకుండా తీసుకెళ్లారని ఇలాంటి దొంగ పనులు చేసిన వారు ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు బుద్ధారం రిజర్వాయర్ ఏదుల రిజర్వాయర్ కన్నా ఎత్తులో ఉన్నప్పుడు ఎదుల దగ్గర ఏర్పాటు చేసిన తూముద్వారా నీళ్లు ఎలా పైకి వెళ్తాయని ప్రశ్నించారు ప్రజలను మోసం చేస్తూ బండరావిపాకుల గ్రామం ఏదుల ప్రాజెక్టులో భూములు కోల్పోయినప్పుడు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదన్నారు చీర్కపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు దొడ్ల రాములు ప్లాటుకు పదివేల రూపాయలు వసూలు చేసి గ్రామంలో ప్లాట్లు ఇచ్చారని సర్వేనెంబర్ 76లో రెండు ఎకరాలు ఆయన బినామీలకు ఇంకా కొంతమందికి దొంగ పట్టాలు చేశాడని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివన్న, కొంకి వెంకటేష్, చంద్రశేఖర్, పోల్కేపాడు సర్పంచ్ బంగారయ్య, లక్ష్మీ తాండ సర్పంచ్ పీర్య నాయక్, ఉప సర్పంచ్ జంపన్న, శ్రీనివాస చారి, వెంకటస్వామి, బోటుక చంద్రయ్య, జమ్మి మల్లేష్, కేతపల్లి వెంకటయ్య, కొంకలి వెంకటేష్, ఎండి బాల పిర్ , శివుడు, దేవుల నాయక్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**మంచిర్యాల జిల్లాబెల్లంపల్లి (సామాజిక తెలంగాణ):10 ఏప్రిల్:**
పట్టణంలోని 28వ వార్డులో మున్సిపల్ ఎన్నికల తదుపరి 28వ వార్డు ప్రజల సమస్యల పరిష్కారం కొరకు ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపులో బస్తీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రశ్నించినందుకు 6వ తేదీన మోహన్ అనే వ్యక్తి మహిళని అని కూడా విజ్ఞత లేకుండా, అసభ్యకరమైన పోస్టు పెట్టి అవమానపర్చడంపై బహిరంగ క్షమాపణ చెప్పాలని అదే బస్తికి చెందిన సునీత డిమాండ్ చేశారు. బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి ప్రెస్ క్లబ్ లో ఆమె మాట్లాడుతూ..బస్తీ పెద్దలకు,మున్సిపల్ కౌన్సిలర్ దృష్టికి తీసుకువెళ్లానని అయినా ఎవరూ స్పందించక పోవడంతో 6వ తేదీ వన్ టౌన్ పోలీసు స్టేషన్ లో లిఖిత పూర్వకంగా పిర్యాదు చేయగా, వారు ఫిర్యాదును తీసుకోలేదని ఆమె ఆరోపించారు. ఇట్టి విషయమై 7వ తేదీన మంచిర్యాల డీసీపీ దృష్టికి తీసుకెళ్ళడంతో,బెల్లంపల్లి వన్ టౌన్ పోలీస్ స్టేషన్




లో కలవాలని సూచించడంతో తిరిగి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించినా ఫలితం లేదని వాపోయారు. వాట్సాప్ గ్రూపులో పెట్టిన అసభ్యకరమైన పోస్టుతో తమ పరువు ప్రతిష్టలకు భంగం కలిగిందని, మానసికంగా కృంగిపోతున్నానని తమకి ఎలాగైనా న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ విషయమై వన్ టౌన్ సీఐ కె.శ్రీనివాస్ రావు ను వివరణ కోరగా సామాజిక మాధ్యమాల్లో వచ్చిన పోస్టులపై పోలీసులు ఎలాంటి కేసులు నమోదు చేయొద్దని సుప్రీం కోర్టు స్పష్టం చేసిందని, ఒకవేళ వారి పేరు ప్రతిష్టలకు భంగం కలిగితే న్యాయస్థాన్ని ఆశ్రయించొచ్చని తెలిపారు.

# బీసీ మేధావుల ఫోరం చైర్మన్ టి. చిరంజీవులకు "మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు 2026" ప్రధానం

**బషీర్ బాగ్, ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ) :** సమ సమాజ స్థాపన కోసం కుల ఆధారిత అసమానతలను రూపుమాపేందుకు విశేష కృషి చేసిన మహనీయ సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే అని ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీ, మాజీ మంత్రి శ్రీ వి. హనుమంతరావు పేర్కొన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.బీసీ మేధావుల ఫోరం చైర్మన్ టి. చిరంజీవులకు అతిధుల చేతుల మీదుగా "మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు 2026" ప్రధానం చేశారు. తెలంగాణ శాసనసభ తొలి సభాపతి, శాసనమండలి సభ్యులు సిహెచ్ మధుసూదనాచారి మాట్లాడుతూ, పేదల, శూద్రుల హక్కుల కోసం పోరాడిన పూలే జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని, ఆయన జీవన విధానాన్ని అధ్యయనం చేసి ఆచరించాలని కోరారు. రిటైర్డ్ డిజిపి, ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ కన్వీనర్ ఐపీఎస్ అధికారి పూర్ణచంద్రావు మాట్లాడుతూ, చదువు అనే ఆయుధంతో సామాజిక గౌరవాన్ని సాధించడంలో పూలే ప్రేరణగా నిలిచారని, అదే మార్గంలో టి. చిరంజీవులు బీసీ




సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. బీసీ పొలిటికల్ ఫ్రెండ్స్ చైర్మన్ బి. బాలరాజ్ గౌడ్ మాట్లాడుతూ, బీసీలు ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించగలరని పేర్కొన్నారు.తెలంగాణ బీసీ మేధావుల ఫోరం రాష్ట్ర చైర్మన్ టి. చిరంజీవులు మాట్లాడుతూ, బీసీ ఐక్యత కోసం తన వంతు కృషి కొనసాగిస్తానని, పోరాటాల ద్వారా హక్కులను సాధించేందుకు అన్ని వర్గాలను ఒకే వేదికపైకి తీసుకువస్తానని అన్నారు. తాను రచించిన పుస్తకాలు, ప్రసంగాల ద్వారా వెనుకబడిన వర్గాల్లో చైతన్యం తీసుకువచ్చి, మహాత్మ జ్యోతిరావు పూలే కలలను నెరవేర్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రాష్ట్ర శాఖ అధ్యక్షులు డా. రాజ్ నారాయణ ముదిరాజ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతిభావంతుడైన ఒకరికి ప్రదానం చేసే "మహాత్మ జ్యోతిరావు పూలే ఎక్సలెన్స్ అవార్డు -- 2026" కు ఈ సంవత్సరం బీసీ మేధావుల ఫోరం చైర్మన్, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి టి. చిరంజీవులను ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రదానం చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీసీసీ కోఆర్డినేటర్లు డా. సాయికిరణ్, జి. వేణుగోపాల్, బిచ్చుకారి సూర్య, రామ్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ర్యాలీ లో అధికంగా ముస్లిం మైనారిటీ లు పాల్గొనాలి

**-మౌలానా బాఖీయతుల్లాహ్**
**-జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్**
**-భీమ్ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ**





**భువనగిరి, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ**
భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర,మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 14 నాడు బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే భీమ్ యాత్ర ర్యాలీ పోస్టర్ ను మౌలానా బాఖియతుల్లాహ్ మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ కలిసి ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ నెలను మహనీయుల జయంతి ఉత్సవ మసంగా జరుపుకుంటున్నామని,ఉత్సవాలలో మహనీయుల యొక్క సేవలు వారి,త్యాగాలను మరియు వారు చేసే పోరాటాలను వచ్చే తరాలకు తెలియజేయటానికి ఉత్సవాలు చాలా దోహదప డతాయని వారు ఈ సందర్భంగా అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావి తన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీనవర్గాల ప్రజల న్యాయమైన సమాన హక్కులను కల్పించారని తెలిపారు.ఈ భీమ్ యాత్రలో ప్రజలు కులమతాలకు అతీతంగా,పెద్ద సంఖ్యలో పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు అదేవిధంగా ఈ నెల 12 సాయంత్రం 6 గంటలకు స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించే మైనారిటీల సమావేశానికి మైనార్టీ లందరూ పాల్గొని కార్యక్రమాలను విజయ వంతం చేయవలసిందిగా అలాగే 14వ తేదీన ర్యాలీ లో పాల్గొనాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇస్తియాక్ అహ్మద్,బర్కత్ భాయ్,రహీం హనీఫ్,ఖలీల్,ఆసిమ్,ముజీబ్ సలావొద్దీన్ మైసన్ ఉత్సవ కమెటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంటాక్ట్ విద్యుత్ కార్మికుల నిరవధిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపిన రామగుండం బిజేపీ ఇంచార్జి కందుల సంధ్యారాణి.

**నిబంధనల అమలులో ఎందుకీ నిర్లక్ష్యం**
**ఒకే సంస్థ.. రెండు చట్టాలా**
**ఆర్టిజన్ల పట్ల వివక్షను సహించబోము**
**ఆర్టిజన్ల డిమాండ్లు నెరవేర్చకపోతే ఉద్యమం తప్పదు**
**20 వేల కుటుంబాల భవిష్యత్తుతో చెలగాటం**
**12(3) అగ్రిమెంట్ ఎక్కడ పోయింది**
**ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన బిజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి మల్యాలపల్లి సబిస్టేషన్ ఎదుట తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ల జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మూడవ రోజు కు చేరిన నేపథ్యంలో బిజెపి మహిళా నేత కందుల సంధ్యారాణి ఆ సమ్మెకు సంఘీభావం తెలిపారు**



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్** ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ..
తెలంగాణ విద్యుత్ రంగంలో అహర్నిశలు శ్రమిస్తున్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్లకు బీజేపీ పార్టీ పక్షాన తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు ప్రభుత్వంపై సమరశంఖం పూరించారు. రాష్ట్రానికి వెలుగులు పంచుతూ ప్రమాదకర పరిస్థితుల్లో విధి నిర్వహణ చేస్తున్న ఆర్టిజన్లను పాత ఏపీ సెబ్ నిబంధనల ప్రకారం తక్షణమే క్రమబద్ధీకరించాలని, వారిని సెకండ్ గ్రేడ్ కార్మికులుగా చూడటం రాజ్యాంగ విరుద్ధమని వారు ఈ సందర్భంగా తీవ్రంగా మండిపడ్డారు. గతంలో 1998 నుండి 2014 వరకు అనేక పర్యాయాలు విద్యార్హతల ఆధారంగా కన్వర్షన్ ప్రక్రియ చేపట్టిన ప్రభుత్వం, ఇప్పుడున్న కార్మికుల పట్ల మొండివైఖరి ప్రదర్శించడం వారి శ్రమను అవమానించడమేనని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాణాలకు తెగించి క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న ఆర్టిజన్ల కుటుంబాలకు ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత పాలకులదేనని, కేవలం హామీలతో కాలయాపన చేయకుండా 12(3) ఒప్పందం ప్రకారం తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. రామగుండం గడ్డపై కార్మికుల పక్షాన బీజేపీ అండగా ఉంటుందని, న్యాయం జరిగే వరకు అసెంబ్లీ నుండి సెక్రటేరియట్ వరకు పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ ఆర్టిజన్ల జీవితాల్లో వెలుగులు నింపే వరకు విశ్రమించబోమని కందుల సంధ్యారాణి స్పష్టం చేశారు. ఒకే సంస్థలో రెండు రకాల చట్టాలు చెల్లవని, సమాన పనికి సమాన గౌరవం దక్కాలని కోరుతూ ప్రభుత్వం దిగివచ్చే వరకు కార్మికులతో కలిసి ప్రత్యక్ష పోరాటాల్లో పాల్గొంటామని వారు ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు...ఓఈ కార్యక్రమంలో జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, అంకరి భరత్, పరకాల మురళి,బండారి శ్యామ్ పటేల్,చిలువేరు కుమార్, జక్కన బాలు, శిలారపు కళ్యాణ్, వెంకటేష్, ఏరుకొండ తిరుపతి,అల్చేరి గౌరీ శంకర్,శ్రీనివాస్,సంతోష్,సాయి తదితరులు పాల్గొన్నారు..

# యాసంగి వరి కొనుగోలు పై అవగాహన సదస్సు



**గోపాల్ పేట్ సామాజిక తెలంగాణ ఏప్రిల్ (10):**
మండల కేంద్రంలోని రైతు వేదిక నందు యాసంగి లో వరి కొనుగోలు పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో గోపాల్ పేట, రెవల్లి మరియు ఏదుల లో ని వ్యవసాయ విస్తరణ అధికారులు, ఐకెపి మరియు్రాూజూ లకు సంబంధించిన వరి కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో వరి కొనుగోలు కేంద్రాల వద్ద తీసుకోవలసిన చర్యలు మరియు సన్న రకాలను గుర్తించే మైక్రో డయల్ మీటర్ పైన, వరి లో నాణ్యత ప్రమాణల పైన అవగాహన కల్పించడం జరిగినది.ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ ఆఫీసర్ పి.రాణి , సివిల్ సప్లయ్ ఆఫీసర్ కాశీ విశ్వనాథ్ , రెవల్లి, ఏదుల మండల వ్యవసాయ అధికారులు, గోపాల్ పేట, రేవల్లి ఏదుల మండలాల వ్యవసాయ విస్తరణ అధికారులు,ఐకెపి సెంటర్ ల సిబ్బంది, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిబాపూలె 199 జయంతి

**-(ఎం జె పి వి సి )ఆధ్వర్యంలో కార్యక్రమం**
**సభ విజవంతం చేయండి - కె వి నరసింహ**




**మక్తల్ ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)**
మక్తల్ నియోజకవర్గం కోల్పూర్ గ్రామం మాగనూరు మండలం నారాయణ పేట జిల్లా పరిధిలోని కొల్పూర్ గ్రామంలో (ఎంజేపీవీసీ) ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలె 199 జయంతి మహోత్సవం కార్యక్రమ సభ మరియు మక్తల్ అసెంబ్లీ స్థాయి బహుమన మహోత్సవ కార్యక్రమం శనివారం మధ్యాహ్నం 12 గంటల నుండి నిర్వహించడం జరుగుతుంది కావున మక్తల్ అసెంబ్లీ పరిధిలో ఉండే రాజ్యకీయ నాయకులు వివిధ గ్రామ పంచాయతీ సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు బిసి సంఘాల నాయకులు అంబేద్కర్ యువజన సంఘ నాయకులు విద్యర్థి సంఘాల నాయకులు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మేధావులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొని కార్యక్రమం విజవంతం చేయాలనీ కోరుతున్నాం గమనిక : మధ్యాహ్నం 12 గంటలకు సభ ప్రారంభం అవుతుంది సకాలంలో ప్రాంగణంకు చేరుకోగలరు అని తెలిపారు కార్యక్రమనికి ముఖ్యవక్తలు :1సూర్య చంద్ర డి టీ ఎఫ్ నారాయణ పేట జిల్లా ప్రధాన కార్యదర్శి 2 హైమావతి మేడం డీటీఎఫ్ నారాయణ పేట జిల్లా కార్యదర్శి 3 మద్దిలేటి మానవ హక్కుల కార్యకర్తల 4 ఎల్ రాములు రిటైడ్ సీఐ 5 దేవరు నరసింహ పాల్గొననున్నారు కావున అందరు సకాలంలో ప్రాంగణం దగ్గరకు చేరుకోవాలని మహాత్మ జ్యోతిబాపూలే వారధి కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు కె వి నరసింహ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు

# జిల్లా అదనపు కోర్ట్ ను భువనగిరి నుండి తరలించ కుండా చర్యలు తీసుకువాలి

**-బార్ అసోసియేషన్ అధ్యక్షులు**
**నిసంగి విద్యా సాగర్**





**భువనగిరి,ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ**
భువనగిరి కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు నిసంగి విద్యా సాగర్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు జిల్లా అదనపు కోర్ట్ ను భువనగిరి నుండి రామన్నపేట తరలిస్తున్నారని దానితో చాలా ఇబ్బందులు ఎదురవుతాయని అన్నారు. అదే విధంగా భువనగిరి మరియు గ్రామాలకు చెందిన కక్షిదారులు వెళ్లలేరని ఆవేదన వ్యక్తం చేసారు.కావున పై విషయాన్నీ ముఖ్యమంత్రి దృష్టికి న్యాయ వ్యవస్థ దృష్టికి తీసుకెళ్లి భువనగిరి నుండి అదనపు కోర్టు ను రామన్నపేట కు తరలించకుండా ఆపాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఖచ్చితంగా ఇట్టి విషయం లొ న్యాయం చేస్తానని అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ రెడ్డి మేడబోయిన యాదగిరి,శారదా ఉడతా సురేష్ పడాల శ్రీనివాస్ గోదా వెంకటేష్ బొమ్మ వెంకటేష్ బార్ కౌనిల్ సభ్యులు సీనియర్ నాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కో కన్వీనర్ గా బిక్కినేని నర్సింగ రావు నియామకం



**ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్**
పెద్దపల్లి జిల్లా గోదావరిఖని గంగనగర్ చెందిన తెలంగాణ ఉద్యమకారుడు బిక్కినేని నర్సింగరావు ను తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కొ కన్వీనర్ గా ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ నియామక ఉత్తర్వులను అందించడం జరిగింది. తెలంగాణ ఉద్యమకారుల వేదికను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం కొరకు పని చేయాలని ఆకాంక్షించారు. నాపై ఎంతో నమ్మకంతో నన్ను రాష్ట్ర కోకన్వీనర్ గా నియమించిన రాష్ట్ర చైర్మన్ నరాల సత్యనారాయణ వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాడుతామని తెలియజేస్తున్నాను

# మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన.దండ అశోక్ రెడ్డి



**శాలిగౌరారం, ఏప్రిల్ 10, (సామాజిక తెలంగాణ):-** ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోని దాదాపు పది మండలాల ప్రజల చిరకాల కోరికైన శాలిగౌరారం నుండి అమ్మనబోలు రోడ్డును మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా శుక్రవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులోని వారి క్యాంపు కార్యాలయంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు దండ అశోక్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ...గత కొన్ని సంవత్సరాల నుండి సరైన రోడ్డు సౌకర్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్న ప్రజలకు మంత్రి చొరవతో రోడ్డు సాంక్షన్ కావడం శుభ పరిణామని,ఈ రోడ్డు ద్వారా దాదాపు 150 గ్రామాలకు ప్రజలు రాకపోకలు సజావుగా జరిగే అవకాశాలు ఉన్నాయని భైరవుని బండ ప్రజల తరపున మంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు

**-కాంగ్రెస్ పాలనతో రైతు ఇంట వెలుగులు**
**బోనస్‌తో రైతులకు ఆసరా**



**సామాజిక తెలంగాణ పీఏ పల్లి మండల ప్రతినిధి ఏప్రిల్ 10**
రేవంతన్నతోనే సాధ్యం రైతుకు భరోసా నేనావత్ బాలు నాయక్ పిఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద మరియు పిఏ పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ అధికారులు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులతో కలిసి ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఈ సందర్భంగా రైతులు పండించిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర అందేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని తెలిపారు రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా నేరుగా కొనుగోలు కేంద్రాల ద్వారా తమ పంటను విక్రయించుకోవడం వల్ల నష్టాలు తగ్గి లాభాలు పెరుగుతాయని పేర్కొన్నారు పిఏ పల్లి మరియు పరిసర గ్రామాల రైతులకు ఈ కొనుగోలు కేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని సమయానికి ధాన్యం కొనుగోలు జరిగేలా అధికారులకు చర్యలు తీసుకోవాలని సూచించారు రైతులు తమ వరి ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా శుభ్రపరచి తీసుకురావాలని సూచించారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడం ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని రైతుల సంక్షేమం కోసం ఇలాంటి కొనుగోలు కేంద్రాలు కొనసాగుతాయని ఎమ్మెల్యే తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు వ్యవసాయ శాఖ అధికారులు మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# టీ ఆర్ వి ఎస్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా గంగాధరి సిద్ధూ.

**-విద్యారంగ సమస్యల పరిష్కారం టిఆర్విఎస్, తీన్మార్ మల్లన్న తోనే సాధ్యం.**



**తొర్రూర్ ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ.**
తెలంగాణ రాజ్యాధికార విద్యార్థి సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులుగా గంగాధరి సిద్ధును నియమించినట్లు ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎం ఎల్ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని విద్యారంగ, నిరుద్యోగుల సమస్యలపై శాసనమండలిలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న దీటైన రీతిలో ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని, దానికి తోడు విద్యార్థి సంఘ బలోపేతం కోసం జిల్లా కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గంగాధర్ సిద్ధూ మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా అనేక విద్యారంగ సమస్యలపై కొట్లాడుతున్నారని, ఆ గొంతు బీసీ ఎస్సీ ఎస్టీ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ రాజ్యాధికార విద్యార్థి సేన ఆధ్వర్యంలో మరింత బలపడుతుందని వారు అన్నారు.ఈ సందర్భంగా గంగాధరి సిద్ధు మాట్లాడుతూ తనపై నమ్మకం పెట్టి రాష్ట్ర కమిటీ బాధ్యతలను ఇచ్చినందుకు ఎంతగానో కృతజ్ఞుడని తీన్మార్ మల్లన్న నాయకత్వంలో మరిన్ని విద్యార్థి ఉద్యమాలు చేస్తానని వారు అన్నారు. తెలంగాణలో గద్దనెక్కిన ప్రభుత్వాలు విద్యారంగాన్ని విస్మరించాయని ఫీజు రియంబర్స్మెంట్ లు స్కాలర్షిప్లు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నాయని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని విద్యారంగా అభివృద్ధి కోసం పనిచేయాలని వారు సూచించారు.

# డీసీసీ పదవులు పొందిన సనత్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఘనంగా ఆత్మీయ సన్మానం



**ఏప్రిల్ 10 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)**
సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీలో సనత్ నగర్ నియోజకవర్గం బీ బ్లాక్ కు చెందిన హన్మంత్ రావు వైస్ ప్రెసిడెంట్ గా, జనరల్ సెక్రటరీగా శ్రీకాంత్ గౌడ్, ఎస్ ఎస్ రావు, రాజు యాదవ్, సెక్రటరీలుగా ఖమర్ హమీద్, రోహిత్ ఆనంద్, రజినీకాంత్, సాయి గౌడ్, ఎగ్జిగ్యూటివ్ మెంబెర్లుగా పద్మా రాణి, వినోద్ సింగ్, స్పోక్స్ పర్సన్ గా ప్రతాప్ నాయక్ నియమితులు అవడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ బ్లాక్ నాయకులు వారికి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీకి అంకితభావంతో పనిచేసిన నాయకులను అభినందిస్తూ, వారి సేవలను కొనియాడారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని, కొత్త బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పదవులు పొందిన నాయకులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ కోట నీలిమ మార్గదర్శకత్వం, ప్రోత్సాహంతోనే తమకు ఈ పదవులు లభించాయని పేర్కొన్నారు. ఆమె నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని తెలిపారు. క్షేత్ర స్థాయిలో పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయడంలో డాక్టర్ కోట నీలిమ పాత్ర ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అలాగే భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం మరింత కృషి చేస్తామని, ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తామని నాయకులు హామీ ఇచ్చారు. డాక్టర్ కోట నీలిమ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి, ప్రజల విశ్వాసాన్ని మరోసారి గెలుచుకునేందుకు కట్టుబడి పని చేస్తామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ, సికింద్రాబాద్ డీసీసీ అధ్యక్షుడు దీపక్ జాన్ కు, తమకు సన్మానం చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# నాస్ ఫార్మాస్యూటికల్ లేబరేటరీని తనిఖీ

**-అగ్ని ప్రమాదం పై పూర్తి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలి**
**-ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**
**-జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**





**నల్లగొండ బ్యూరో, ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)**
నల్గొండ జిల్లా, చిట్యాల మండలం వెలిమినేడు సమీపంలోని నాస్ ఫార్మసిటికల్ ప్రైవేట్ లిమిటెడ్ లో సంభవించిన అగ్ని ప్రమాదం పై పూర్తి విచారణ నిర్వహించి నివేదిక సమర్పించాలని ప్రభుత్వ విప్, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ,జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ లు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తో కలిసి ప్రమాదం సంభవించిన నాస్ ఫార్మాస్యూటికల్ లేబరేటరీని తనిఖీ చేశారు.అగ్ని ప్రమాదం సంభవించడానికి గల కారణాలను అడిగి తెలుసుకోవడమే కాకుండా పరిస్థితులను ప్రత్యక్షంగా పరిశీలించారు .చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, అగ్నిమాపక శాఖ, స్థానిక తహసిల్దారు, ఎంపీడీవోలు ప్రమాద సంఘటనపై తక్షణమే నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అంతేకాక నాస్ కంపెనీకి ఉన్న అనుమతులపై నివేదిక ఇవ్వాలని, ఉద్యోగుల భద్రత పట్ల తీసుకున్న చర్యల పై పోలీసులు నివేదిక సమర్పించాలని కలెక్టర్, ఎమ్మెల్యేలు ఆదేశించారు.గురువారం రాత్రి చిట్యాల మండలం, వెలిమినేదు వద్ద ఉన్న నాస్ ఫార్మస్యూటికల్ లో రియాక్టర్ వద్ద సంభవించిన అగ్రి ప్రమాదంలో ఉద్యోగులు వెంకటేశ్వర్లు ,లక్ష్మణ్ కుమార్లు గాయపడగా ,వీరిని హైదరాబాద్ లోని డిఆర్డిఓ అపోలో ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితి పై ఎప్పటికప్పుడు ఆసుపత్రి వారితో మాట్లాడడం జరుగుతున్నదని, అంతేకాక పరిస్థితిని ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నట్లు తెలిపారు. ప్రమాద సంఘటనపై విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించడం జరిగిందని, ముఖ్యంగా సంఘటన జరగడానికి గల కారణాలు, ప్రమాదం అనుకోకుండా జరిగిందా లేదా ఎవరి తప్పిదం వలన సంభవించిందా అన్నది తెలియజేయాలని, సాంకేతికపరంగా సమస్య కారణంగా ప్రమాదం తలెత్తితే అందుకు సంబంధించిన పూర్తి వివరాలను సమర్పించాలని ఆదేశించారు. నాష్ కంపెనీకి పొల్యూషన్ అనుమతితో పాటు, ఇతర అనుమతుల వివరాలు సమర్పించాలని ఆదేశించారు. చిట్యాల ప్రాంతంలో ఉండే పరిశ్రమలు చుట్టుపక్కల ప్రజలు, కార్మికులు కాలుష్యం బారిన పడకుండా చూడడంతో పాటు, కార్మికులు, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన అవసరం ఉందని ఎవరి ప్రాణాలకు హాని కలిగినా యాజమాన్యంపై చర్యలు ఉంటాయని ఆయన హెచ్చరించారు. ప్రత్యేకించి పరిశ్రమలో పనిచేసే ఉద్యోగుల భద్రత చూసుకోవాల్సిన బాధ్యత పూర్తిగా యాజమాన్యంపై ఉందని, అలాగే పర్యావరణాన్ని సైతం ఎప్పటికప్పుడు కాపాడాల్సిన బాధ్యత ఉందని అన్నారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రమాదంలో గాయపడిన ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా ఇద్దరిని హైదరాబాదులోని డి ఆర్ డి ఎల్ అపోలో ఆస్పత్రికి పంపించి మెరుగైన చికిత్స అందించడం జరుగుతున్నదని ,ప్రమాద సంఘటనపై వివిధ శాఖల విచారణ నివేదికలను కోరడం జరిగిందని, ప్రమాదంలో గాయపడిన ఉద్యోగుల కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కంపెనీ తరఫున అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన కంపెనీ యాజమాన్యాన్ని ఆదేశించారు.ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ శ్రీదేవి, చిట్యాల తహసిల్దార్ విజయ్, ఇతర అధికారులు ఉన్నారు.

# కాదులూరు అంగన్వాడీలో పోషక పక్వాడు కార్యక్రమం





**సామాజిక తెలంగాణ టేక్మాల్ ప్రతినిధి**
మెదక్ జిల్లా టేక్మాల్ మండల్ కాదులూరు గ్రామంలోని గర్భిణి మరియు పోషణపై అవగాహన కల్పించి పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యత స్థానికంగా దొరికే ఆహార గురించి అంగన్వాడీలో దొరికే సరుకులో పోషక పదార్థాలు చాలా ఉంటాయని వాటిని తప్పనిసరి పిల్లలు గర్భిణీలు తల్లుల తప్పనిసరి తినాలి అని చెప్పారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, లక్ష్మి, జయరాన్ని, ఆయా కంశమ,పిల్లలు వారి తల్లిదండ్రులు, గర్భిణీలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సాయం



**మహమ్మదాబాద్ ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)**
మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండలం పేదవారికి ఆర్థిక సాయం చేసేందుకు యువత ముందుండాలని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి. చంద్రయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గాధిర్యాల్ గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తురాలు తిరుమలి ఈదెమ్మ అనారోగ్యంతో మృతి చెందింది.ఈ విషయం తెలుసుకున్న గాధిర్యాల్ గ్రామ ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ఉద్యోగులు ముందుకు వచ్చి మృతి చెందిన కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా టీచర్ వెంకటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ జి. ఆంజనేయులు, ఏఆర్ కానిస్టేబుల్ జి. శ్రీనివాసులు, జి. ఆనంద్ కుమార్, టి. లక్ష్మణ్, జి. గోపాల్, టి. రామచంద్ర, టి. అంజలయ్య తదితరులు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు జి. చంద్రయ్యతో పాటు కొండమొల్ల చిన్నయ్య, ఇరివింటి వెంకటయ్య, జి. అంజలయ్య, టి. రాములు, ఏ. గోపాల్ మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ప్రతిపత్తి తో, కొత్త కోర్సులతో ముందుకు ఎన్‌టిఆర్ ప్రభుత్వ మహిళా కళాశాల

**విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ తో పాటు ప్లేస్మెంట్ సౌకర్యం కల్పిస్తున్నాం**

మహబూబ్నగర్ సామాజిక తెలంగాణ ఏప్రిల్ 10: మహబూబ్నగర్ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ అండ్ పి.జి కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో 2026-27 విద్యా సంవత్సరానికి డిగ్రీ) కోర్సులలో ప్రవేశాల ప్రక్రియ ఇంటర్ ఫలితాలు వెలువడిన వెంటనే దోస్త్ పక్రి)య (ప్రారంభమౌతుందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. వి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని కళాశాలలో పలు అప్రెంటీస్ షిప్ ఎంబెడెడ్ పోగ్రాం లోభాగంగానే బి.ఎఫ్.ఎస్.ఐ (బ్యాంకింగ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), మరియు హెల్త్ కేర్ మేనేజ్మెంట్ వంటి కొత్త కోర్సులను ప్రవేశపెడుతూ ముఖ్యంగా ఫిజికల్ సైన్స్, ఆర్ట్స్ మరియు కామర్స్ విభాగాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచే ఆధునిక విద్యావిధానంతో బోధన జరుగుతుందని తెలుపుతూ అలాగే నైపుణ్యాబివృద్ధి, ఉపాధి అవకాశాలు పెంచేవిధంగా ప్రత్యక శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కెరీర్ గైడెన్స్ సెల్ ద్వారా సివిల్ సర్వీస్ ఫౌండేషన్ బి.సి స్టడీ సర్కిల్ ఉచితంగా అందించారు. అలాగే డిగ్రీ పూర్తయిన



వెంటనే దానికి అవసరమైన బోధన కొరకు హైద్రాబాద్ నుండి నిష్ణాతులైన భోదన సిబ్బంది తో బ్యాంకింగ్ సర్వీసెస్ మన శాసన సభ్యులైన యెన్నం . శ్రీని వానారెడ్డి దేశ్పాండే ఫౌండేషన్ వారిచే నైపుణ్యాభివృద్ధిగల స్టూడెంట్ ను చేర్చుకాని వారికి ట్రైనింగ్ ఇవ్వగా దాదాపు 16 మందికి ఉద్యోగాలు వచ్చాయి. ఈ సంవత్సరం కూడా మీూాపౌండేషన్ ఖర్చులు భరించి ఆకోర్సులను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నారు. రాష్ట్రంలోని 16 మహిళాడి) కళాశాలలూడగా అందులోఎన్టీఆర్ డిగ్రీ కళాశాల అడ్మిషన్, ఉత్తీర్ణత సాధించడంతోపాటు, జాబ్ మేళా నిర్వహిస్తూ ఇందులో 355 మంది పాల్గొనగా 150 మంది ప్లేస్మెంట్స్ సాధించారు. ఈ సంవత్సరం సెక్టార్ స్కిల్ కోర్సులు మంజూరయ్యాయి. వీటిద్వారా, విద్యార్థులు కళాశాలలో విద్య నభ్యసిస్తూ చివరి సంవత్సరంలో 9వేల నుండి 18 వేల వరకు స్టైఫండ్ అప్రెంటిస్ షిప్ గా వస్తుంది. డిగ్రీ సర్టిఫికెట్ తో ఇండస్ట్రీ వారు ఉద్యోగాలు ఇస్తారు, అప్రెంటిస్ షిప్ ద్వారా స్కిల్స్ నేర్చుకుంటారు. ఏ.ఈ.డి.పి కోర్సులలో విద్యార్థులు ఎక్కుమంది అడ్మిన్షన్స్ పొందాలని, ఆశిస్తూ ఈసంవత్సరం మూడు పి.జి. కోర్సులైన తెలుగు, కెమిస్ట్రీ, జువాలజీతోపాటు 2026.27 సంవత్సరంలో మ్యాథ్స్ ను కూడా అందిస్తామని తెలిపారు. గత సంవత్సరం డిగ్రీ ప్రథమ సంవత్సరంలో 1440 సీట్లకుగాను 1245 సీట్లు పూర్తికావడం కావడం జరిగింది కాని ఈ సంవత్సరం 1440 సీట్లు మొత్తం పూర్తి చేస్తామని తెలిపారు. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులు, మంచి మౌళిక వసతులు, లైబ్రరీ, ల్యాబ్ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని తెలుపుతూ ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థినులు ఇంటర్ పలితాలు వెలువడిన వెంటనే దోస్ట్ ద్వారా కాని మరియు కళాశాలలో నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశ్రాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహాన్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, సుధాకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్, మద్దిలేటి పాల్గొన్నారు.

# అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్ లను అందజేసిన ఎమ్మెల్యే

**ఆర్మూర్,ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ):** నిజామాబాద్ జిల్లా అంకాపూర్ గ్రామంలో అంగన్ వాడి టీచర్లకు సెల్ ఫోన్ లను శుక్రవారం పంపిణీ చేయడం జరిగింది.అనంతరం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంగన్వాడిటీచర్లను ఉద్దేశించి ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన సెల్ ఫోన్ లను అంగన్వాడీ టీచర్లు సద్వినియోగపర్చుకోవాలని అన్నారు.అంగన్వాడిలా నిర్వహణ తీరును ఎప్పటికప్పుడు డిజిటల్ వ్యవస్థలో పొందుపరుస్తూ అభివృద్ధికి దోహదపడాలని సూచించారు



.అంగన్వాడి నిర్వాహకులు పిల్లలకు, గర్భిణీలకు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని అన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలను నెరవేర్చాలని అన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గంలోని 326 సెల్ ఫోన్ లో అంగన్వాడీ నిర్వాహకులకు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో దీర్ఘకాలిక సమస్యలను అంగన్వాడీ టీచర్ స్ ప్రాజెక్టు అధ్యక్షురాలు చంద్రకళ ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అంగన్వాడి టీచర్ల దీర్ఘకాలిక సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అంగన్వాడీ టీచర్లకు హామీ ఇవ్వడం జరిగింది.

## ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో 3 కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్ -నిర్మాణానికి భూమి పూజ చేసిన

**- మంత్రి డా వాకిటి శ్రీహరి**



**మక్తల్ ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)** మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మక్తల్ నియోజకవర్గం సత్యావార్ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో 3 కోట్ల తో నిర్వహించనున్న సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యంత ప్రతిష్టత్మాకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ముందుకెళుతుందని వెల్లడించారు ఇప్పటికే నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో11 ఆర్టీసీ అద్దె బస్సులను నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు ఇలా సమాఖ్య ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు కూడా దిగ్విజయవంతంగా నిర్వహిస్తున్నారని మంత్రి కితాబునిచ్చారు.మహిళా సంఘాలు అడిగినవెంటనే బ్యాంకులు 20 లక్షల రూపాయల రుణాలు మంజూరు చేస్తున్నాయని గుర్తు చేశారు ఆపద వచ్చి ఎవరైనా సంఘం లోని మహిళా సభ్యురాలు చనిపోతే ఆ మహిళ తీసుకున్న రుణం మాఫీ చేయడం తో పాటు తిరిగి ప్రభుత్వమే ఆ మహిళ కుటుంబానికి ఐదు లక్షలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు ఇప్పుడు నారాయణపేట జిల్లాలో మొదటిసారిగా మూడు కోట్ల వ్యయంతో మహిళా సంఘాల ఆధ్వర్యంలో వన్ మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ పవర్ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే సంవత్సరానికి 26 లక్షల రూపాయలు మహిళ సంఘాల ఖాతాల్లో జమ అయితుందని మంత్రి తెలిపారు ఇంకా మహిళా సంఘం లో సభ్యులు పెరగాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు రాబోయే రోజుల్లో పాడి పరిశ్రమ ను కూడా మహిళా సమాఖ్య ద్వారా నిర్వహించేలా ప్రణాళికలు రూపొందించనున్నట్లు మంత్రి స్పష్టం చేశారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు అధికారులు మహిళా సంఘాల సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## డిసిసి జనరల్ సెక్రటరీ యూత్ ఐకాన్ మానుక రాజు యాదవ్ కి శుభాకాంక్షలు వెల్లువ



**ఏప్రిల్ 10 అమీర్పేట్ (సామాజిక తెలంగాణ)** సనత్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ యువ నేతలకు డిసిసి జనరల్ సెక్రటరీగా పదవులు వరించాయి ఈ సందర్భంగా అమీర్పేట్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ప్రజానేత యూత్ ఐకాన్ మానుక రాజు యాదవ్ కు పలువురు నేతలు శాలువాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక అభినందనలు తెలిపారు కాంగ్రెస్ సీనియర్ నేతలు అందరూ కలిసి మనుక రాజు యాదవ్ కి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా మానుక రాజు యాదవ్ మాట్లాడుతూ ముందుగా నాకు డిసిసి జనరల్ సెక్రెటరీ అనే గౌరవ హోదాను కల్పించిన తెలంగాణ రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల మంత్రి మహమ్మద్ అజరుద్దీన్, మైనార్టీ చైర్మన్ దీపక్ జాన్,టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కోట నీలిమాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు పార్టీకి కష్టపడే వారికి ఎప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సముచిత న్యాయం కల్పిస్తుందని ఇందుకు మాకు ఇచ్చిన హోదానే నిదర్శనమని ఆయన సంతోషం వ్యక్తపరిచారు కార్యకర్తలతో కలిసి అందరం సమానంగా పార్టీకి సేవలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ వారు చెప్పిన విధంగా నడుచుకుంటామని సనత్ నగర్ నియోజకవర్గంలో ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పార్టీని బలోపేతం చేయడానికి మా వంతు కృషి చేస్తామని సంతోషం వ్యక్తపరిచారు, ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి జనరల్ సెక్రెటరీ మధు ఐలా గౌడ్, కాంగ్రెస్ యువ నేతలు ముత్తు, కన్నల్, సందీప్ పవర్ తదితరులు పాల్గొన్నారు

## జ్యోతి బాపూలే 199 జయంతి వేడుకలను విజయవంతం చేద్దాం..



**మందమర్రి ఏప్రిల్ 10:(సామాజిక తెలంగాణ):** మహాత్మా జ్యోతి బాపూలే 199వ జయంతి వేడుకలను కుల సంఘాలు,ప్రజా ప్రతినిధులు,బహుజనులు కలిసి ఘనంగా నిర్వహించి విజయవంతం చేద్దాం అని ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.శుక్రవారం మందమర్రి ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.నేడు"శనివారం" ఉదయం 10 గంటలకు మందమర్రి పట్టణంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే సాయంత్రం 6 గంటలకు మందమర్రి మార్కెట్ ప్రాంతంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద జ్యోతిబాపూలే చిత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాల్లో విద్యార్థులు, యువత,పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోండిల్ల శ్రీనివాస్, సొతుకు సుదర్శన్, మొయ్య రాంబాబు,పాత వీరస్వామి,పల్లె నర్సింహులు,సుందిళ్ల రాజన్న,నేరువట్ల శ్రీనివాస్, శనిగారపు కుమార్,కనకం రవి,అయిందాల సారయ్య, తదితరులు,పాల్గొన్నారు.

## ఈరోజు నల్గొండ లో సమ్మె చేస్తున్న విద్యుత్ ఆర్టిజన్ కార్మికులకు BRTUతరపున సంపూర్ణ మద్దతు తెలియజేసిన BRTU రాష్ట్ర ఉపాధ్యక్షుడు సిలివేరు ప్రభాకర్ గారు.



**నల్గొండ బ్యూరో ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)** ఈ సందర్భంగా సిలివేరు ప్రభాకర్ గారు మాట్లాడుతూ ఆర్టిజన్ కార్మికుల న్యాయమైన డిమాండ్ లను ప్రభుత్వం తక్షణమే నెరవేర్చాలని, ఆర్టిజన్ ల అర్హతను బట్టి APSEB సర్వీస్ రూల్స్ ప్రకారం కన్వర్షన్ చేసి క్రమబద్ధీకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో BRTU నల్గొండ జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకట్ రెడ్డి, ఆర్టిజన్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం

**-జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**-జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**సామాజిక తెలంగాణ ఏప్రిల్ 10** భారత వాతావరణ శాఖ (ఐఎండి) హైదరాబాద్ వారి సూచనల ప్రకారం రాబోయే మూడు రోజులలో రాష్ట్రంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2-3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగే అవకాశం ఉన్నందున, జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జోగులాంబ గద్వాల జిల్లాలో నేటి నుండి 41 నుంచి 44 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ప్రజలు తగినంతగా ద్రవ పదార్థాలు తీసుకోవడం అత్యంత ముఖ్యమని, దాహం లేకపోయినా తరచుగా నీరు తాగాలని సూచించారు. ఓఆర్ఎస్ ద్రావణం, నిమ్మరసం, మజ్జిగ, పండ్ల రసాలు, ఉప్పు-చక్కెర ద్రావణం వంటి ద్రవాలు తీసుకోవడం మంచిదన్నారు. ఇంటి వద్ద ఓఆర్ఎస్ తయారీ కోసం ఒక లీటర్ తాగునీటిలో ఆరు టీ స్పూన్లు చక్కెర, అరకప్పు టీ స్పూన్ ఉప్పు కలిపి బాగా కలపాలని తెలిపారు. ప్రయాణాల సమయంలో తప్పనిసరిగా తమ వెంట తాగునీటిని తీసుకెళ్లాలని చెప్పారు. పుచ్చకాయ,

## హిందువుల సమ్మేళనం విజయవంతం చేయండి కోరిన వడ్డేపల్లి భారతి తోడు శంకర్ గౌడ్



ఏప్రిల్ సామాజిక తెలంగాణ గోదావరిఖని న్యూస్

ఈరోజు గోదావరిఖనిలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో నాయకులు పాల్గొని మాట్లాడుతూ జైశ్రీరామ్ ఆత్మీయ హైందవ సోదర సోదరీమణులారా దేశానికి ఆత్మహిందూ ధర్మం హిందూ సంస్కృతి మరియు హిందు సమాజం కావున హిందూ సమాజాన్ని చైతన్యవంతం చేసి సమైక్యపరిచి మన దేశాన్ని తిరిగి విశ్వ గురువుగా నిలపాలనే లక్ష్యంతో రాష్ట్రీయ స్వయం సేవకి సంగ్ 1952లో ప్రారంభించి ఇప్పటికీ 100 సంవత్సరాలు ప్రయాణంలో అనేక ఎత్తులు పల్లాలను చూసింది నేటి కాలమాన పరిస్థితిలో ఎదురవుతున్న అనేక సవాలను ఎదుర్కోనందుకు హిందువులు ఐక్యత అవసరం హిందూ సమాజం పట్ల గౌరవం ఏకత్వం భావన స్వధర్మ పట్ల అంకితభావం సేవ మీ అందరి భాగస్వామాన్ని కోరుకుంటూ హిందువుల సమ్మేళనం ఏర్పాటు చేయడమైనది అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వడ్డేపల్లి భారతి తోడు శంకర్ గౌడ్ కోరినారు.

## అంగన్వాడీలో వైద్య శిబిరం



నాగార్జునసాగర్, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ లో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక యాక్షన్ 99 కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అర్బన్ ఫ్యామిలీ వెల్ఫేర్ సెంటర్ ఆధ్వర్యంలో పైలాన్ కాలనీలోని నిర్మల అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన వైద్య శిబిరంలో బస్తీ దవాఖాన డాక్టర్ హరీష్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రం పరిధిలోని ప్రజలకు బీపీ, షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ హరీష్ మాట్లాడుతూ 14 సంవత్సరంలో నిండి 15 సంవత్సరాలు పూర్తికాని బాలికలు అందరికీ హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కమలమ్మ, హెల్త్ అసిస్టెంట్లు గంగా బాయి, లింగయ్య,తిరుమల చారి,అంగన్వాడీ టీచర్ నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గోమాతను జాతీయ జంతువుగా గుర్తించాలి బీజేపీ నాయకుల డిమాండ్



గండీడ్ ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ)

మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం కేంద్రంలో బీజేపీ నాయకులు సమావేశం నిర్వహించి, గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 27న తహసీల్దార్‌కు మెమోరాండం అందజేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భారతదేశంలో సంపూర్ణ గోహత్య నిషేధానికి ఉన్న ప్రతిబంధకాలను తొలగించి, గోవంశ సంరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గోమాతను దేశమాతగా, ఆరాధ్యనీయ దేవతగా భావిస్తూ, దేశ సంస్కృతి మరియు సంప్రదాయానికి ప్రతీకగా గౌరవించాలని తెలిపారు. దేశీయ గోవులను నదులతో సమానంగా గౌరవించే విధంగా చట్టాలు రూపొందించాలని సూచించారు.అదేవిధంగా గో సేవ కోసం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావడంతో పాటు, గో సేవ మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని బీజేపీ నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో. బీజేపీ జనరల్ సెక్రటరీ మల్కయ్య, సీనియర్ నాయకులు నరహరి రెడ్డి, తోక కృష్ణయ్య, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు సంటెం వెంకటయ్య, భద్రేశ్వర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు సంతోష్ నాయక్, కోశాధికారి కాకి నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ వనపల్లి నవీన్, బూత్ అధ్యక్షులు గౌడుగు రాములు, బంటు కృష్ణయ్యతో పాటు వివిధ గ్రామాల బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## కొడుకు బాగును కాంక్షిస్తూ కన్నీరు మున్నీరైన ఓ తల్లి వ్యధ మార్పు సాధ్యమని ధైర్యమిచ్చిన డాక్టర్ బీనా - సేవ్ ఎర్త్ ఫౌండేషన్ క్షేత్రస్థాయి పర్యటనలో హృదయవిదారక దృశ్యాలు



ఏప్రిల్ 10, సామాజిక తెలంగాణ:-

బస్తీల్లో మాదకద్రవ్యాల మహమ్మారి ఎంతగా వేర్లూనుముకుందో చెప్పడానికి ఒక తల్లి కన్నీళ్లు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయి. సేవ్ ఎర్త్ ఫౌండేషన్ (సెఫ్.ఎన్‌జీఓ) ప్రతినిధులు, ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ బీనా చింతలపూరి బృందంతో కలిసి అధికారి నగర్, సరూర్ నగర్ బస్తీల్లో నిర్వహించిన అవగాహన పర్యటనలో ఈ హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. బానిసైన తన కుమారుడి పరిస్థితిని చూసి, అతడు ఇంకా మారతాడో లేదో ఆందోళన లో తండ్రి మంచాన పడ్డాడు మా భవిష్యత్తు అంధకారంగా మారిందని ఒక తల్లి డాక్టర్ బీనా చింతలపురి ముందే కన్నీళ్లు పెట్టుకుంది."నా కొడుకు మళ్లీ బాగుపడతాడనే ఆశ కూడా చచ్చిపోయింది... మా బతుకులు ఇలానే అయిపోతాయా?" అంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసిన తీరు అక్కడున్న వారందరినీ కదిలించింది. ఆ తల్లిని దగ్గరకు తీసుకుని డాక్టర్ బీనా చింతలపురి ఆమెకు మానసిక ధైర్యం ఇచ్చారు. "వ్యసనం ఒక వ్యాధి మాత్రమే. సరైన కౌన్సెలింగ్, అవగాహన చికిత్స ఉంటే మీ కుమారుడు మళ్లీ సాధారణ జీవితంలోకి రావచ్చు" అంటూ ఆమెకు భరోసా కల్పించారు. ఈ పర్యటన కార్యక్రమంలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి. సురేందర్, ప్రతినిధులు శివకృష్ణ, సురేష్, మమతా,



రోహిణి ప్రియాంక బాధిత కుటుంబాలకు తమ వంతు సహకారంగా అవసరమైన మనోధైర్యాన్ని కౌన్సిలింగ్, అవేర్నెస్ అందేలా చూస్తూ వారిలో మార్పుకోసం కృషి చేస్తాం అని తెలియజేశారు. ఈ పర్యటనలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సభ్యులతో కలిసి డా బీనా చిత్తలపురి బృంద సభ్యులు అభిక్షిత్, మాన్సి, వైభవ్‌లు బస్తీల్లో తిరుగుతూ వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు. ఒక వ్యక్తి వ్యసనానికి బానిసైతే, దాని ప్రభావం కుటుంబంలోని తల్లిదండ్రులు, భార్యా, పిల్లలపై ఎంత తీవ్రంగా పడుతుందో ప్రజలకు వివరించారు. మత్తు పదార్థాల వల్ల కుటుంబ బంధాలు ఎలా తెగిపోతున్నాయో క్షేత్రస్థాయిలో పరిశీలించిన బృందం, బాధిత కుటుంబాలకు కౌన్సెలింగ్, అవేర్నెస్ అందిస్తామని తెలిపారు. బస్తీల్లోని మహిళలంతా ఏకమై వ్యసనాలకు వ్యతిరేకంగా చైతన్యం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ బీనా చింతలపురి ముఖ్యంగా మహిళలు, యువతకు పిలుపునిచ్చారు. బాధితుల కన్నీళ్లు తుడుస్తూ, వారిలో కొత్త ఆశలను నింపుతున్న డాక్టర్ బీనా చింతలపురి బృందం, సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కృషిని స్థానికులు ప్రశంసిస్తున్నారు.

## సహారా బాధితులకు వెంటనే న్యాయం చేయాలి: ఏప్రిల్ 13న జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా

### సహారా బాధితులకు వెంటనే న్యాయం చేయాలి షరతులు లేకుండా డిపాజిటర్ల డబ్బులు చెల్లించాలి: సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

సామాజిక తెలంగాణ సిరిసిల్ల ప్రతినిధి

సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన బాధితులు అందరికీ ఎలాంటి షరతులు లేకుండా వెంటనే నగదు అందించాలని ఏప్రిల్ 13 సోమవారం రోజున.కలెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వడ్డీ వస్తుందని భవిష్యత్తు అవసరాలకు ఉపయోగపడుతుందని కోట్లాదిమంది ప్రజలు సహారా లో పొదుపు చేసుకున్నారని తెలిపారు. సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వెంటనే డబ్బులు అందించాలని ఏప్రిల్ 13 సోమవారం రోజున సిరిసిల్ల కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను సహారా ఖాతాదారులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ సహారా ఇండియా గ్రూప్



కంపెనీలో అవసరాలకు ఉపయోగపడతాయని , అధిక వడ్డీ వస్తుందని కోట్లాదిమంది ప్రజలు డబ్బులు వివిధ పద్ధతులలో పొదుపు చేసుకోవడం జరిగిందపోయారన్నారు 2023 నవంబర్ నెలలో సహారా గ్రూప్ అధినేత సుబ్రతా రాయ్ మరణించిన తర్వాత కంపెనీ మూతపడటంతో డబ్బులు డిపాజిట్ చేసిన గడువు ముగిసిన తర్వాత కూడా డిపాజిటర్లకు డబ్బులు చెల్లించకపోవడంతో కోర్టులో కేసు వేయగా సుప్రీంకోర్టు 2023 మార్చి 29వ తేదీన ఈ కంపెనీని ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ఆట్టి కంపెనీ యొక్క ఆస్తులను జప్తు చేసి ఒక సంస్థ ద్వారా డబ్బులు జమ చేసిన వారందరికీ ఒక సంవత్సరం లోపు చెల్లించాలని ఆదేశించడం జరిగిందని అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం బాధితులు డిపాజిట్ డిపాజిట్ చేసిన డబ్బులు ఇవ్వకుండా అనేక నిబంధనలు , షరతులు పెడుతూ 2023 మార్చి నెలలోపు పూర్తయిన అదే విధంగా 10 వేల నుండి 50 వేల లోపు ఉన్నటువంటి వారికి మాత్రమే డబ్బులు చెల్లిస్తూ మిగతా వారందరికీ అన్యాయం చేస్తుందని డబ్బులు డిపాజిట్ చేసిన వారందరూ సహారా ఆఫీసుల చుట్టూ తిరిగి తిరిగి విసిగి వేసారి పోయారన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం ఎలాంటి షరతులు లేకుండా డబ్బులు డిపాజిట్ చేసిన వారందరికీ వెంటనే అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జవ్వాజి విమల , కోడం రమణ సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు సూరం పద్మ. అన్నల్దాస్ గణేష్ సిరిమల్లా సత్యం. ఆడెపు రజిత , తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడి పౌష్టిక ఆహారాల గురించి అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథిగా**

**వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొప్పుల లక్ష్మి శశి రెడ్డి**



సామాజిక తెలంగాణ ప్రతినిధి

అల్లాదుర్గ్ మండల పరిధిలోని అన్ని గ్రామాల అంగన్ వడి అధ్యాపకులకు పౌష్టిక ఆహారాల గురించి అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, మరియు పీహెచ్ సి డాక్టర్ సారిక, సీడీపీవో నాగమణి, ఏపీఎం నాగమణి అల్లాదుర్గ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొప్పుల శేషారెడ్డి గారు, సర్పంచ్ స్వామ్య,మరియు సుభాష్ రావు,డీసీసీ జిల్లా జనరల్ సెక్రెటరీ బాలకిషన్, అంజా గౌడ్ ,యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కురుమ మహేష్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ జైపాల్, సాయిలు

## ముదిరాజ్ నేతల ముందస్తు అరెస్ట్



పాపన్నపేట, సామాజిక తెలంగాణ,ఏప్రిల్:10

గాంధీభవన్ ముట్టడికి తరలి వెళ్తున్న మండల ముదిరాజ్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు. గతఎన్నికల మేనిఫెస్టోలో ముదిరాజులకు ప్రకటించిన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గాంధీభవన్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మండల ముదిరాజ్ నాయకులను శుక్రవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా, ముదిరాజులను బీసీ-డీ నుండి బీసీ-ఏ లోకి చేరుస్తామన్న ఎన్నికల హామీని తుంగలో తొక్కడం అన్యాయమన్నారు. గాంధీ భవన్ ముట్టడికి పిలుపునిచ్చిన ముదిరాజ్ నాయకులను, ముదిరాజ్ ప్రజలను రాష్ట్రవ్యాప్తంగా ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ముదిరాజ్ హక్కుల కోసం పోరాడుతుంటే అక్రమ అరెస్టులతో అణిచివేయాలని చూడటం అప్రజాస్వామికమని అన్నారు. జనాభా దామాషా ప్రకారం ముదిరాజులకు రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ నాయకులు కొత్తూరి శ్రీనివాస్ ముదిరాజ్, పుట్టి కిరణ్ ముదిరాజ్ కుర్తివాడ, దుర్గయ్య ముదిరాజ్, దారబోయిన మల్లేశం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కుల పంపిణీ





**సామజిక తెలంగాణ ప్రతినిధి రాజు ఏప్రిల్ 10**
సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లోని రైతువేదికలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి.అంజయ్య,మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారుల చేతులమీదుగా మండలంలోని పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జి.అంజయ్య మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి అనేది ప్రతిఒక్క తల్లిదండ్రులకు భారం కాకుండా ఆ కుటుంబాలకు ఆర్థికంగా సహాయపడేలా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి,షాదీముభారక్ పథకాలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఆశాజ్యోతి, నాయబ్ తహశీల్దార్ నరేష్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వినయ్,రాయికోడ్ మండలం మాజీ యూత్ అధ్యక్షులు ప్రభాకర్,మాజీ జడ్పీటీసీ మల్లికార్జున్ పాటిల్,కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలాజీ నర్సింలు, రఫిక్ పలు గ్రామాల సర్పంచ్ లు,పలువురు మండల నాయకులు, ప్రజాప్రతినిధులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది.



**శాలిగౌరారం ,ఏప్రిల్ 10, ( సామాజికతెలంగాణ) :-**
రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, రైతులందరు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శుక్రవారం రోజు శాలిగౌరారం మండల పరిధిలోని తిరుమల రాయిని గూడెంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాడు.అనంతరం 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బిట్ల వరప్రసాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరిగే నర్సింహ, మండల విద్యాధికారి మందుల సైదులు, ఏవో సౌమ్య శృతి,ప్యాక్స్ సి ఈ ఓ నిమ్మలఆంజనేయులు, మండల పార్టీ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య, మాజీ వైస్ ఎంపీపీ భూపతి అంజయ్య, గోని వెంకటయ్య, తిరుమల రాయిని గూడెం సర్పంచ్ చాడ కవిత- సురేష్ రెడ్డి, శాలిగౌరారం సర్పంచ్ గుజిలాల్ శేఖర్ బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి కృష్ణ, ఉప సర్పంచ్ వడ్లకొండ వెంకన్న, వార్డు మెంబర్ మలగ అండాలు, చింత ధనుంజయ్, వేముల గోపీనాథ్, వంగూరి వెంకన్న, పుల్లూరి దేవేందర్, బుల్లి కొండ గణేష్, నూతి నాగరాజు, తండారి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ నేతల అరెస్ట్ : గాంధీభవన్ ముట్టడికి యత్నం



**సామజిక తెలంగాణ ప్రతినిధి ఏప్రిల్ 10**
అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా ముదిరాజ్ వర్గానికి న్యాయం అందించడంలో విఫలమైనందుకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ముదిరాజ్ చైతన్య వేదిక తీవ్రంగా విమర్శించింది. సామాజిక న్యాయం మరియు ముదిరాజ్ సమాజ హక్కుల కోసం చేపట్టిన 'హలో ముదిరాజ్ - చలో గాంధీ భవన్ ముట్టడి' కార్యక్రమంలో భాగంగా గాంధీ భవన్‌ను ముట్టడించడానికి హైదరాబాద్‌కు చేయడానికి ప్రయత్నించిన ముదిరాజ్ నాయకులను పోలీసులు ముందుజాగ్రత్తగా అరెస్టు చేశారు. పోలీసులు అడ్డుకుని, జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెద్దోడి శంకర్ ముదిరాజ్, పట్టణ సంఘం అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, మరియు ప్రధాన కార్యదర్శి మహేష్ ముదిరాజ్‌లను అదుపులోకి తీసుకున్నారు. ముదిరాజ్ అసోసియేషన్ నిర్వహించిన 'చలో గాంధీ భవన్' కార్యక్రమానికి సంబంధించి ఈ అరెస్టులు జరిగాయి మరియు వారిని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లారు. సంబంధిత ప్రజాప్రతినిధులపై ఉన్న ఆరోపణలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి. జహీరాబాద్ తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు పెద్దోడి శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ, ముదిరాజ్ హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఇతర బీసీ మరియు బహుజన సంఘాలు కూడా పాల్గొంటున్నాయని, ఇది ముదిరాజ్ సమాజ భవిష్యత్తుకు ఒక కీలకమైన ఉద్యమమని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు,

# హరీష్ రావు పర్యటన రైతులలో ఊరట, మనోనిబ్బరం నింపాయి.

**-గొల్లపల్లి చీర్కపల్లి రైతుల ఉద్యమం పోరాట స్ఫూర్తికి నిదర్శనం.**





**సామాజిక తెలంగాణ వనపర్తి నియోజకవర్గం న్యూస్ ప్రతినిధి. (10 )**
భారీ సంఖ్యలో తరలివచ్చిన రైతులకు ప్రజలకు కృతజ్ఞతలు. హరీష్ రావు నిన్నటి గొల్లపల్లి సభ రైతులలో ఊరట మనోనిబ్బరం కలిగించాయని నాయకులు గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్ ,మాణిక్యం,ఉంగ్లం.తిరుమల్ అన్నారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో రైతుల కోసం రెండు చారిత్రాత్మకమైన సభలు విజయవంతం అయినాయని ఈ రెండు సభలలో పాల్గొని బి.ఆర్.ఎస్ శ్రేణులలో పోరాట స్ఫూర్తి నింపిన హరీష్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. ఊహించని రీతిలో స్వచ్ఛందంగా 10వేల మందికి పైగా తరలివచ్చిన రైతులకు ప్రజలకు కృతజ్ఞతలు అభినందనలు అని నాయకులు అన్నారు. ఈ సభ విజయవంతం చేయడానికి కృషి చేసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ సహకరించిన ఆర్.ఎస్ .ప్రవీణ్ కుమార్,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి,ఎం.ఎల్.ఏ విజయుడు,ఎం.ఎల్.సి.నవీన్ కుమార్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్,అలా.వెంకటేశ్వర్ రెడ్డి, బీరం.హర్షవర్ధన్ రెడ్డి,చిట్టెం.రామ్ మోహన్ రెడ్డి మాజీ కార్పొరేషన్ చైర్మన్లు, మాజీ ప్రజాప్రతినిధులు ,సర్పంచులు ,కౌన్సిలర్స్ మరియు ముఖ్యంగా సహకరించిన ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ,పోలీస్ అధికారులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశములో వెంకట్ సాగర్, నీలస్వామి, సూర్యవంశం .గిరి, మహేశ్వర్ రెడ్డి,ముద్దు సార్ ,అలీమ్ ఉన్నారు.

## అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ ను కలిసిన యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్



**బషీర్ బాగ్, ఏప్రిల్ 10 (సామాజిక తెలంగాణ):**
అంబర్ పేట్ శ్రీనివాస్ యాదవ్ ను యాదవ జేఏసీ చైర్మన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 13 తేదీన సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న యాదవ రాజకీయ సదస్సు కు రావాలని యాదవ జేఏసీ నేతలతో కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈ నెల 13 తేదీన యాదవ జేఏసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరగనున్న యాదవ రాజకీయ సదస్సుకు పార్టీలకు అతీతంగా యాదవ ప్రజా ప్రతినిధులు, నాయకులు, నేతలు తప్పనిసరిగా హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాదవ జేఏసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంజి యాదవ్, లీగల్ సెల్ అధ్యక్షుడు జుర్రు అరుణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హరి నాయుడు జన్మదిన వేడుకలు



**శంషాబాద్ సామాజిక తెలంగాణ,**
సాయి రక్ష కన్స్ట్రక్షన్స్ ఆఫీసులో శుక్రవారం హరి నాయుడు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు . సాయి రక్షా కన్స్ట్రక్షన్స్ మేనేజింగ్ డైరెక్టర్ అన్యపు ప్రభు ముదిరాజ్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరి నాయుడు రాబోవు రోజుల్లో మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ చారి,కావాలి రాము, రాపోలు వినోద్, లడ్డు తదితరులు పాల్గొన్నారు.

## 19న మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష ప్రిన్సిపాల్ సారా తస్నీమ్..




**మందమర్రి ఏప్రిల్ 10: (సామాజిక తెలంగాణ):**
మందమర్రి మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ప్రవేశ పరీక్షలను ఈ నెల 19వ తారీఖున నిర్వహించ నున్నట్లు పీఎం శ్రీ తెలంగాణ మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.6వ తరగతి ప్రవేశ పరీక్ష ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహించ బడుతుందని,అలాగే 7వ తరగతి నుండి 10వ తరగతుల వరకు నిర్వహించే ప్రవేశ పరీక్షలు మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఏప్రిల్ 10వ తేదీ నుండి వశ్రీఖఅస్త్రుఋఋఎం.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ గల అధికారిక వెబ్‌సైట్ నుండి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసిన విద్యార్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రంలో హాల్ టికెట్ చూపించి పరీక్షకు హాజరుకావాలని సూచించారు. పరీక్షలో మొత్తం 100 ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయని, సమాధానాలను ఓఎంఆర్ షీట్‌పై గుర్తించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అభ్యర్థులు పరీక్షకు హాజరయ్యేటప్పుడు ఎగ్జామ్ ప్యాడ్,హాల్ టికెట్, బాల్ పెన్నులు,నీటి సీసా మాత్రమే తీసుకురావాలని,ఇతర ఎటువంటి వస్తువులు పరీక్ష హాల్లోకి అనుమతించబడవని స్పష్టం చేశారు.

## పోషకాహారం రక్తహీనతపై అవగాహన



**మందమర్రి ఏప్రిల్ 10: (సామాజిక తెలంగాణ):**
8వ పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మందమర్రి పట్టణంలోని దొరలబంగ్లా ఏరియాలో అంగన్వాడి కేంద్రంలో పోషకాహారం, రక్తహీనతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి హాజరై గర్భిణీలు, బాలింతలకు పోషకాహారం లోపంతో కలిగే అనర్థాల గురించి వివరించారు.అనంతరం చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు, పిల్లలలో పోషకాహార లోపాన్ని నివారించేందుకు సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఆకుకూరలు వంటి పౌష్టికాహారం ఎక్కువగా తీసుకోవాలని, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవర్చుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు డి.సంధ్య, జి.పద్మావతి, అంగన్వాడి ఆయా

# ఆయుష్ హాస్పిటల్‌లో నిర్వహించిన మెగా హెల్త్ క్యాంప్

**-ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా అందుతాయి.**

**-జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధా.**





(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ పత్రిక)ఏప్రిల్-10 ప్రజాపాలన,ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కరీంనగర్ నగరంలోని రామ్నగర్ లో ఉన్న ఆయుష్ హాస్పిటల్‌లో నిర్వహించిన ఆయుష్ మెగా హెల్త్ క్యాంప్ ను జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటరమణ,అడిషనల్ డీఎంహెచ్ఓ డాక్టర్ సుధా సందర్శించారు.ఈ సందర్భంగా వారు క్యాంప్‌లో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి,ప్రజలకు అందుతున్న వైద్య సేవల నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు.ఆయుష్ వైద్య విధానాల ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు ఇలాంటి హెల్త్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. క్యాంప్‌లో రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు పంపిణీ చేయబడినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ఎస్కబ్ సుల్తానా,డా.శేఖర్,డా.సదానందం,ప్రవీణ్ వైద్య సిబ్బంది,ఆయుష్ వైద్యులు,మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పూలే జయంతి వేడుకలు విజయవంతం చేయాలి

**-అంబేద్కర్ యువజన సంఘం నాయకులు**



మందమర్రి ఏప్రిల్ 10: (సామాజిక తెలంగాణ): మందమర్రి పట్టణంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలకు ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలతో పాటు అన్ని కుల సంఘాలు,రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోరారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం పట్టణ కన్వీనర్ మొయ్య రాంబాబు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సోత్కు సుదర్శన్ మాట్లాడుతూ.. మహాత్మ జ్యోతిరావు పూలే 199వ జయంతి వేడుకలను పట్టణంలో ఘనంగానిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని తెలిపారు.శనివారం ఉదయం 10:30 గంటలకు మందమర్రి మార్కెట్ ప్రధాన సెంటర్‌లో జయంతి కార్యక్రమం జరుగుతాయని తెలిపారు. అలాగే సాయంత్రం 6:30 గంటలకు మహాత్మ జ్యోతిరావు పూలే జీవిత చరిత్రపై రూపొందించిన చలనచిత్రాన్ని ప్రధాన మార్కెట్ సెంటర్ లో ప్రదర్శించనున్నామని తెలిపారు.పట్టణం లోని ప్రతీ ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, పాత వీరస్వామి,కనకం రవీందర్,నేరువట్ల శ్రీనివాస్,పల్లె నర్సింగ్, సుందిళ్ల రాజయ్య, అయిందాల సారయ్య, శనిగారపు కుమారస్వామి, మూడారం శేఖర్లు పాల్గొన్నారు.

# పేదలకు వరం సీఎం రిలీఫ్ ఫండ్



నకిరేకల్ ఏప్రిల్ 10( సామాజిక తెలంగాణ ప్రతినిధి ):రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయ నిధి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును నకిరేకల్ ప్రభుత్వ విప్ మరియు ఎమ్మెల్యే వేముల వీరేశం ద్వారా స్థానిక మైనారిటీ నాయకులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని తెలిపారు. వైద్య చికిత్సలు, ప్రమాదాలు వంటి త్యవసర పరిస్థితుల్లో ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం అనేక కుటుంబాలకు ఆర్థిక భరోసాను కల్పిస్తుందని పేర్కొన్నారు. లబ్ధిదారూడు చెక్కు అందుకున్న అనంతరం ఆనందం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి మరియు సంబంధిత నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎజాస్,రఫీ, జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిశెట్టి సామేలుపై దాడి ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించిన తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్




సామాజిక తెలంగాణ ఏప్రిల్ 10 ఎన్సీపీ పార్టీ ఎన్డీఏ మహాకూటమి ఎన్సైసీ జాతీయ నాయకులు, నేషనల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ఒడిశా రాష్ట్రాల ఇన్‌చార్జ్ అయిన మద్దిశెట్టి సామేలు పై జరిగిన దాడి ప్రయత్నాన్ని తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ తీవ్రంగా ఖండించింది. సుమారు 7:00 గంటల సమయంలో సత్తుపల్లి ప్రాంతంలో ఉండి, రాత్రి 8:40 గంటల సమయంలో ఇంటికి తిరిగి వస్తుండగా, కాకర్లపల్లి రోడ్డు నుంచి గాంధీనగర్ చెరువు వరకు ముగ్గురు వ్యక్తులు రాడ్లతో బైకులపై వచ్చి దాడి చేయడానికి ప్రయత్నించినట్లు తెలిపారు.చీకటి ఉండటంతో దుండగులను స్పష్టంగా గుర్తించలేకపోయినట్లు సమాచారం.ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరిపి, దుండగులను వెంటనే పట్టుకుని కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్ డిమాండ్ చేసింది.

తెలంగాణ రాష్ట్ర మీడియా సెల్

ఎన్సీపీ పార్టీ -- ఎన్డీఏ మహాకూటమి ఎన్సైసీ

# భీమారం లో శనివారం విద్యుత్ నిలిపివేత



సామాజిక తెలంగాణ , మంచిర్యాల జిల్లా, భీమారం మండలం. భీమారం మండల కేంద్రంలోని 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో శనివారం (ఏప్రిల్ 11) విద్యుత్ మరమ్మతు పనులు చేపట్టనున్నట్లు ఏఈ శంకర్ తెలిపారు. ఈ నేపథ్యంలో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. మూడు గంటల పాటు విద్యుత్ ఉండదని, వినియోగదారులు సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

# ప్రాణం తీసిన అక్రమ సంబంధం కేసును ఛేదించిన దోమ పోలీసులు




సామాజిక తెలంగాణ దోమ మండలం ఏప్రిల్10 దోమ మండల పరిధిలోని బడేంపల్లి గ్రామానికి చెందిన కావలి ఎల్లయ్య గ్రామంలోని ఒక మహిళతో అక్రమ సంబంధం పెట్టుకునందున ఆమె కుటుంబ సభ్యులు పలుమార్లు హెచ్చరించిన లాలయ్య వినకపోవడంతో గురువారం లాలయ్యా అట్టి మహిళా గ్రామ శివారులోని దండెం చెరువు కాలువ దగ్గర ఉండటం చూసి కక్షతో నిందితులైన నీరటి భాస్కర్, నీరటి అంజిలయ్య, నీరటి శ్రీనివాస్, నీరటి శ్రీశైలం, నీరటి పద్మమ్మ కట్టెలతో రాళ్ళతో కొట్టి చంపేసి పెట్రోల్ పోసి చంపేందుకు ప్రయత్నించినప్పటికీ మృతిని కుమారులు అక్కడి రావడంతో పరారయ్యారు. శుక్రవారం రోజు పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా వారి ఒప్పుకోలు ప్రకారం నిందితుల దగ్గర నుండి హత్యకు ఉపయోగించిన 3 కట్టెలను స్వాధీనం చేసుకొని వారిపై కేసును నమోదు చేసి న్యాయస్థానంలో హాజరు పరచి రిమాండుకు పంపడం జరుగుతుందని పరిగి తెలిపారు. ఈ కేసును ఛేదించిన పరిగి సిఐని, దోమ ఎస్సై వసంత్ జాదవ్ నీ పోలీసు సిబ్బందిని డిఎస్పీ శ్రీనివాస్ అభినందించారు.

# జోగులాంబ గద్వాల డి సి సి జనరల్ సెక్రటరీ గా సంకాపురం రాముడు ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



సామాజిక తెలంగాణ పత్రిక ఏప్రిల్ 10: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం అయిజ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లా డి సి సి జనరల్ సెక్రటరీ గా సంకాపురం రాముడు నియమితులైన సందర్భంగా వారికి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించి స్వీట్స్ తినిపించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి, కౌన్సిలర్స్ ఎస్ మద్దిలేటి, మైనర్ బాబు, మహబూబ్ పాషా, సులోచనమ్మ చిన్నికృష్ణ, మాజీ కౌన్సిలర్ రాజు నారాయణ, గిత్తల దేవరాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాండురంగ, దేవేంద్ర, సుందరాజ్ ,రఘు గౌడ్, మాల మల్లికార్జున్, ఏక్బాల్ పురం నరసింహ, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ షాలు,నాయకులుపాల్గొన్నారు.

# వికలాంగులకు రిట్రోఫిటెడ్ మోటారైజ్డ్ వాహనాలు అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీ







(కరీంనగర్ జిల్లా బ్యూరో/సామాజిక తెలంగాణ ప్రతినిధి)ఏప్రిల్-10 కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ ఎల్.ఎం.డి కాలనీ లోని దుర్గాభాయ్ దేశ్ ముఖ్ మహిళా ప్రాంగణంలో వికలాంగులకు రిట్రోఫిటెడ్ మోటారైజ్డ్ వాహనాలను, అంగన్వాడీ టీచర్లకు మరియు సూపర్వైజర్లకు (197) మొబైల్ ఫోన్లను అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానజీ వాకడే,మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ పంపిణీ చేశారు.అనంతరం చిన్నారుల కోసం ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే మరియు పోషణ పక్షవాడను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అశ్వినీ తానజీ వాకడే,ముఖ్య అతిథి పాల్గొన్న మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు,టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మెన్ డా.కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా అధికారులు,తిమ్మాపూర్ తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి,అంగన్వాడీ టీచర్లు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ ఎస్ టి పి లో ఉపవిద్యుత్ తనిఖీ అధికారి పర్యటన





మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 10, (సామాజిక తెలంగాణ),: జైపూర్ సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రాన్ని శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం ఉప విద్యుత్ అధికారి ఏ. రాజు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్టిపిపి లో ఈడి సిహెచ్. చిరంజీవి గారు వారికి పూల మొక్కను బహుకరించి స్వాగతం పలికారు. అనంతరం 800 మెగా వాట్ల పవర్ ప్లాంట్ నిర్మాణ పనులలో భాగంగా చేపట్టిన ఎలక్ట్రికల్ విభాగానికి సంబంధించిన పనులను తనిఖీ చేయడం జరిగింది. ప్లాంట్ కి మొదటిసారిగా వచ్చిన ఉప విద్యుత్ తనిఖీ అధికారి ఏ. రాజు ని ఎస్టిపిపి అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎస్టిపిపి ఎం.నరసింహారావు మరియు జీఎం (పీసిఎస్ ఓ ఓ అండ్ ఎం) ఎం. మదన్మోహన్, డీజీఎం పర్సనల్ డి. కిరణ్ బాబు, ఎస్ఈ(ఎలక్ట్రికల్) ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు .

# అక్రమ నిర్మాణాలకు అడ్డ ఇంద్రేశం గడ్డ

**ఇంద్రేశంలో విస్తరిస్తున్న అక్రమ బహుళ అంతస్తుల నిర్మాణాలు**

**మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం**

**నియమాలను తుంగలో తొక్కుతున్న బిల్డర్లు**

**ముడుపుల ఆరోపణల మధ్య నిశ్శబ్దంగా ఉన్న అధికారులు**

**కలెక్టర్ జోక్యం కోరుతున్న స్థానికులు**







సామాజిక తెలంగాణ పటాన్ చెరు ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పరిధిలోని ఇంద్రేశం మున్సిపల్ ప్రాంతంలో అక్రమ నిర్మాణాలకు కేంద్రబిందువుగా మారుతోంది. అనుమతులు లేకుండానే పదుల సంఖ్యలో బహుళ అంతస్తుల భవనాలు నిర్మించబడుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇంద్రేశం, బచ్చుగూడెం, రామేశ్వరం బండ ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, నిర్మాణాల విషయంలో నియమనిబంధనలు పూర్తిగా పక్కన పడుతున్నాయి. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం వాటిల్లుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొంతమంది బిల్డర్లు మేము లోకల్ ఎవరూ ఏమీ చేయలేరు అంటూ బహిరంగంగానే అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో మున్సిపల్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ముడుపులు తీసుకుని సైలెంట్‌గా ఉన్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. జిల్లా స్థాయి అధికారులపై కూడా గ్రామస్తులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పత్రికలు, టీవీ చానళ్లలో పలు కథనాలు వెలువడుతున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ ఆదాయాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో ఒక పత్రిక విలేకరి ఫిర్యాదు చేసినప్పటికీ, దానిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారో అధికారులు వెల్లడించలేదు. అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడుతున్న వారికి నోటీసులు జారీ చేశామని అధికారులు చెబుతున్నప్పటికీ, కొందరు నిర్మాణాలను ఆపడం లేదని సమాచారం. ఈ విషయంలో రాజకీయ ఒత్తిడులు ఉన్నట్లు అధికారులు పరోక్షంగా వెల్లడిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని వారు చెబుతున్నారు. గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారినప్పటికీ పరిస్థితుల్లో మార్పు రాలేదని స్థానికులు అంటున్నారు. ముఖ్యంగా పి.ఎన్.ఆర్ నవ్య , కాలనీలో దాదాపు అన్ని భవనాలూ అక్రమ నిర్మాణాలేనని ఆరోపిస్తున్నారు. ప్రజలను మోసం చేసి అనుమతులు లేని భవనాలను అమ్ముకుంటూ కొందరు బిల్డర్లు లాభాలు పొందుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి సందర్భంగా 3 రోజుల దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా



సామాజిక తెలంగాణ పత్రిక జమ్మికుంట 10 ఏప్రిల్

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా వారి శతజయంతి మహోత్సవాలను పురస్కరించుకొని స్థానిక సత్యసాయి మందిరంలో శ్రీ సనాతన భాగవత భక్త సమాజం ఆధ్వర్యంలో 395వ దేవతామూర్తుల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు సమితి కన్వీనర్ గన్ను సతీష్ కుమార్ తెలిపారు. ఈ మహోత్సవాలు తేదీలు 12, 13, 14 ఆదివారం, సోమవారం, మంగళవారం రోజులలో జరుగనున్నాయి. మొదటి రోజు ఆదివారం సీతారామస్వామి కళ్యాణం, రెండవ రోజు సోమవారం పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, మూడవ రోజు మంగళవారం హనుమత్ సువర్చల కళ్యాణాలు అంగరంగ వైభవంగా నిర్వహించబడతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం కళ్యాణ మహోత్సవాలు మరియు దేవతామూర్తుల దివ్య దర్శనం భక్తులకు అందుబాటులో ఉంటుందని చెప్పారు. అలాగే ప్రతిరోజు మధ్యాహ్నం 1 గంటకు భక్తులందరికీ అన్నప్రసాదం ఏర్పాటు చేయబడుతుందని తెలిపారు. సాయంత్రం వేళల్లో ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అనంతరం మహా మంగళహారతి, ఆశీర్వచనం మరియు తీర్థప్రసాదాలు భక్తులకు అందజేయబడతాయి. ఈ మహోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి దివ్య అనుగ్రహాన్ని పొందాలని సమితి సభ్యులు కోరారు .

## చిట్ ఫండ్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుని అరెస్ట్




మహబూబాబాద్, ఏప్రిల్ 10

చిట్ ఫండ్ పేరుతో ప్రజలను మోసం చేసిన నిందితుడు అజ్మీరా మంగీలాల్ను మహబూబాబాద్ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. 2017 నుంచి "ఓం శ్రీమన్నారాయణ చిట్ ఫండ్ ప్రై.లి" పేరుతో వ్యాపారం చేస్తూ అధిక లాభాలు వస్తాయని నమ్మబలికి పలువురి వద్ద డబ్బులు వసూలు చేసి తిరిగి ఇవ్వకుండా మోసం చేసినట్లు బాధితుల ఫిర్యాదులపై కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడు మోసం చేసినట్లు ఒప్పుకోగా, సంబంధిత పత్రాలు స్వాధీనం చేసుకుని కోర్టులో హాజరుపరచగా రిమాండ్‌కు తరలించారు. ప్రజలు ఇలాంటి చీట్టిలలో పెట్టుబడి పెట్టేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని టౌన్ ఇన్స్పెక్టర్ గట్ల మహేందర్ రెడ్డి సూచించారు.


## నల్లెల్లలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



మహబూబాబాద్, ఏప్రిల్ 10సామాజిక తెలంగాణ

కురవి మండలం నల్లెల్ల గ్రామంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో మంజూరైన రూ. 20 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గ్రామ సర్పంచ్ రెంటాల కృష్ణ, ఉపసర్పంచ్ నిమ్మలగంటి కృష్ణమూర్తి శంకుస్థాపన చేశారు. వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే లక్ష్యమని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేడు చలివేంద్రం ప్రారంభం



ఎలిగేడు, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ

మండల కేంద్రంలోని బస్టాండు ఆవరణలో నానేస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో చలివేంద్రం (ఉచిత త్రాగునీటి సరఫరా) శనివారం ప్రారంభమవుతుంది. వేసవిలో మండల ప్రజలు ఈ సేవను సద్వినియోగం చేసుకోవాలని ట్రస్టు అధ్యక్ష--కార్యదర్శులు కట్ల సత్యనారాయణ కోరారు.

## బీఎల్వోలకు అవగాహన కార్యక్రమం



ఎలిగేడు, ఏప్రిల్ 10 :సామాజిక తెలంగాణ

మండలంలోని బీఎల్వోలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎన్నికలు)పై అవగాహన కల్పించారు. ప్రస్తుత ఓటర్ల జాబితాను 2002 ఓటర్ల లిస్టుతో మ్యాపింగ్ చేయాలని, పొరపాట్లకు తావివ్వకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ యాకన్న, నాయబ్ తహసీల్దార్ అనిల్ కుమార్, గిర్దవార్లు జయలక్ష్మి, చంద్రశేఖర్, జీపీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట పొలాలకు రోడ్డు నిర్మాణం



ఎలిగేడు, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ

రైతులు తమ పంట పొలాలకు సులభంగా చేరుకునేందుకు రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ తెలిపారు. ఎలిగేడు మండలం రాములపల్లి గ్రామంలో ఉపాధిహామీ పథకం ద్వారా సెగ్రిగేషన్ రోడ్డు నుండి పొలాలను కలుపుతూ గ్రావెల్ రోడ్డు నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. ఈ రోడ్డు రైతులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధిహామీ కూలీలు, ట్రాక్టర్ యజమానులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు .

## స్వచ్ఛ శుక్రవారంతో గ్రామం పరిశుభ్రత



ఎలిగేడు, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ

రాములపల్లి గ్రామంలో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించారు. తడి చెత్త--పొడి చెత్త వేరు చేయడం, ప్లాస్టిక్‌ను ఇంటిలోనే సెగ్రిగేషన్ చేయాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో స్వచ్ఛ శుక్రవారం నిర్వహించడం వల్ల పరిశుభ్ర గ్రామాలుగా మారుతాయని సర్పంచ్ సిద్ధి తిరుపతి యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హరిబాబు, వివోఏ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపత్కాలంలో పేదలకు ఆర్థిక చేయూత - సీఎం రిలీఫ్ ఫండ్



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 10 సామాజిక తెలంగాణ

పేదలకు వరంగా సీఎం సహాయనిధి మారిందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య అన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన చెక్కులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో లబ్ధిదారులకు కాంగ్రెస్ నాయకులు నూకం బాలరాజు, చిందం శ్రీశైలం ఆధ్వర్యంలో అందజేశారు. వేలాది పేద, మధ్యతరగతి ప్రజలకు ఏటా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతోందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్డిమల్ల చంద్రయ్య, మార సురేష్, అంతటి రాజుగౌడ్, వార్డు సభ్యులు, కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు .



## సెగలు రేపుతున్న ఆషిక రంగనాథ్ హాట్ అందాలు

# వరుణ్ తేజ్ 'కొరియన్ కనకరాజు' నుంచి ఫస్ట్ సింగిల్ ప్రోమో!




మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో వస్తున్న లేటెస్ట్ క్రేజీ ప్రాజెక్ట్ 'కొరియన్ కనకరాజు'. ఇండో-కొరియన్ నేపథ్యంలో హారర్-కామెడీ జోనర్‌లో తెరకెక్కుతున్న ఈ సినిమా మ్యూజికల్ ప్రమోషన్స్‌ను చిత్ర బృందం ఘనంగా ప్రారంభించింది. ఈ చిత్రంలోని మొదటి పాట 'కమ్సాహమనిదా' ప్రోమోను తాజాగా విడుదల చేయగా, దీనికి విశేష స్పందన లభిస్తోంది. సంగీత దర్శకుడు ఎస్. థమన్, వరుణ్ తేజ్ మరియు దర్శకుడు మేర్లపాక గాంధీ మధ్య సాగే ఫన్నీ సంభాషణలతో కూడిన ఈ ప్రోమో యూట్యూబ్‌లో ట్రెండింగ్‌గా నిలిచింది. మెలోడీ కింగ్ సిడ్ శ్రీరామ్ ఆలపించిన ఈ పూర్తి పాటను ఏప్రిల్ 11న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఈ చిత్రంలో వరుణ్ తేజ్ సరసన రితికా నాయక్ కథానాయికగా నటిస్తుండగా, స్టార్ కమెడియన్ సత్య కీలకమైన వినోదాత్మక పాత్రలో అలరించనున్నారు. కొరియా సంస్కృతికి మరియు లోకల్ క్యారెక్టర్ అయిన కనకరాజుకు మధ్య ఉన్న విచిత్రమైన సంబంధాన్ని దర్శకుడు మేర్లపాక గాంధీ తన మార్కు వినోదంతో వెండితెరపై ఆవిష్కరించబోతున్నాడు. ఇప్పటికే మేజర్ షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం, ఆఖరి షెడ్యూల్‌ను దక్షిణ కొరియాలోని అందమైన లొకేషన్లలో పూర్తి చేసుకోబోతుంది. యూవీ క్రియేషన్స్ మరియు ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై వంశీ, ప్రమోద్ మరియు విక్రమ్ ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వరుస పరాజయాల తర్వాత వరుణ్ తేజ్ ఈ డిఫరెంట్ కథాంశంతో మళ్లీ హిట్ ట్రాక్ ఎక్కడం ఖాయమని అభిమానులు ఆశిస్తున్నారు. మనోజ్ రెడ్డి సినిమాటోగ్రఫీ అందిస్తున్న ఈ సినిమాను 2026 వేసవి కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నారు.

# దసరాకు రిలీజ్ చేసేలా ఫౌజీ షూటింగ్ స్పీడ్




ఈ ఏడాది ఆరంభంలో రాజాసాబ్‌తో ఫ్లాప్ ఇచ్చిన రెబల్ స్టార్ ప్రభాస్.. ఇదే ఏడాదిలో సాలిడ్ హిట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాడు. ప్రభాస్ నుంచి 'ఫౌజీ' సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి తెరకెక్కిస్తున్న ఈ సినిమా సెకండ్ వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్‌లో రూపొందుతోంది. ఇప్పటికే మేజర్ పార్ట్ షూటింగ్ కంప్లీట్ చేసుకుంది. అఫీషియల్‌గా ప్రకటించనప్పటికీ.. వచ్చే దసరాకు ఫౌజీని విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కానీ ఈ ఏడాది డిసెంబరు పోస్ట్‌పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ వినిపిస్తోంది. అయితే చిత్ర యూనిట్ మాత్రం ఈ సినిమాను ముందుగా అనుకున్న సమయానికే ప్రేక్షకులకు అందించాలని పట్టుదలతో ఉంది. ఇందుకోసం నిర్మాణ పనులను ముమ్మరం చేస్తూ ఏకకాలంలో షూటింగ్‌ను పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసింది. షెడ్యూల్ ప్రకారం సినిమాను పూర్తి చేయడం కోసం మేకర్స్ 'సెకండ్ యూనిట్'ను కూడా రంగంలోకి దించినట్టుగా తెలుస్తోంది. ప్రస్తుతం ఒక వైపు ప్రధాన తారాగణంపై దర్శకుడు హను రాఘవపూడి అత్యంత కీలకమైన సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా, మరోవైపు ఈ సెకండ్ యూనిట్ సినిమాలోని యాక్షన్ ఎపిసోడ్స్‌ను షూట్ చేస్తోందట. ఇలా రెండు యూనిట్‌లతో పని చేయడం వల్ల సమయం ఆదా అవ్వడమే కాకుండా, క్వాలిటీ విషయంలో కూడా ఎక్కడా రాజీ పడకుండా అవుట్‌పుట్ వస్తుందని టీమ్ భావిస్తోంది. కాబట్టి.. దసరాకు ఫౌజీ రిలీజ్ డేట్ ఫిక్స్ అయినట్టే. కాకపోతే.. మేకర్స్ నుంచి ఈ విషయంలో అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# అమాయకత్వంలోనే అందం

ఉప్పెన' తర్వాత నేను పూర్తిస్థాయి ప్రేమకథలో నటించలేదు. ఈ సినిమా ఆ లోటుని తీర్చింది. ఈ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది' అని చెప్పింది కృతిశెట్టి. ఆమె ప్రదీప్ రంగనాథన్ సరసన నటించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' చిత్రం నేడు ప్రేక్షకుల ముందుకొస్తున్నది. విఘ్నేశ్‌శివన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని నయనతార నిర్మించారు. ఈ సందర్భంగా గురువారం కృతిశెట్టి విలేకరులతో ముచ్చటించింది. ఇది 2040లో జరిగే కథ అని, ఈ ఫ్యూచరిస్టిక్ కాన్సెప్ట్ ప్రేక్షకులకు కొత్త అనుభూతినిస్తుందని చెప్పింది. 'ఈ తరంలో డబ్బులు లేకపోయినా ఫర్వాలేదు. కానీ ఫోన్ లేకుండా ఉండటం చాలా కష్టం. అలాంటి మనస్తత్వం కలిగిన అమ్మాయి పాత్రను పోషించాను. భవిష్యత్తులో ప్రేమ కూడా ఇన్సూరెన్స్‌లో భాగం కావొచ్చు. ఈ సినిమాలో ఆ కాన్సెప్ట్ ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది' అని చెప్పింది. ప్రేమ విషయంలో తాను మాత్రం సంప్రదాయ భావాల్ని ఇష్టపడతానని, 'సీతారామం' '96' వంటి ప్రేమకథలు తనకు ఫేవరేట్ అని, ప్రేమ తాలూకు అమాయకత్వంలోనే ఓ ఆందం ఉంటుందని, ఈ తరం ప్రేమకు తాను ఏమాత్రం కనెక్ట్ కాలేనని కృతిశెట్టి చెప్పింది.


## మైఖేల్ జాక్సన్ బయోపిక్

# ట్రైలర్ విడుదల విడుదల




ప్రపంచవ్యాప్తంగా సంగీత ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న పాప్ రారాజు మైఖేల్ జాక్సన్ బయోపిక్ 'మైఖేల్' ఫైనల్ ట్రైలర్‌ను చిత్రయూనిట్ తాజాగా విడుదల చేసింది . ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో మైఖేల్ జాక్సన్ మేనల్లుడు జాఫర్ జాక్సన్ టైటిల్ రోల్ పోషిస్తుండగా, ట్రైలర్‌లో ఆయన బాడీ లాంగ్వేజ్, డ్యాన్స్ మూమెంట్స్ మరియు లుక్ అచ్చం మైఖేల్ జాక్సన్‌ను తలపిస్తుండటం విశేషం. దర్శకుడు ఆంటోయిన్ ఫుక్వా తెరకెక్కించిన ఈ ట్రైలర్‌లో 'బీట్ ఇట్', 'థ్రిల్లర్', 'బిల్లీ జీన్' వంటి ఐకానిక్ సాంగ్స్ ప్రదర్శనలతో పాటు, మైఖేల్ వ్యక్తిగత జీవితంలోని భావోద్వేగ అంశాలను, బాల్యంలో ఆయన ఎదుర్కొన్న సంఘర్షణలను మరియు వివాదాలను ఎంతో ఆకట్టుకునేలా చూపించారు. ఆస్కార్ విజేత గ్రాహమ్ కింగ్ నిర్మించిన ఈ చిత్రంలో కోల్‌మన్ డొమింగో, నియా లాంగ్, మైల్స్ టెల్లర్ వంటి హాలీవుడ్ ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషించారు. కేవలం ఒక సంగీత ప్రయాణంలా కాకుండా, ఒక లెజెండరీ స్టార్ జీవితంలోని ఎత్తుపల్లాలను ఆవిష్కరించే ఈ చిత్రంపై ప్రపంచవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఈ చిత్రం ఏప్రిల్ 24న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# వారణాసి కథ ఇదేనా?




షూటింగ్‌కు ముందే తన సినిమా కథల్ని రివీల్ చేస్తుంటారు అగ్ర దర్శకుడు రాజమౌళి. చాలా సినిమాల విషయంలో ఆయన ఇదే ఆనవాయితీని పాటించారు. అయితే 'వారణాసి' సినిమాకొచ్చేసరికి కథాంశం విషయంలో కాస్త గోప్యత పాటిస్తున్నారు. హైదరాబాద్‌లో జరిగిన గ్లోబ్‌ట్రాటర్ ఈవెంట్‌లో కథకు సంబంధించిన బేసిక్ లైన్‌ను మాత్రమే బయటపెట్టారు. టైమ్ ట్రావెల్ కథ ఇదని, రామాయణ ప్రస్తావన కూడా ఉంటుందని, ఓ ఎపిసోడ్‌లో హీరో మహేశ్‌బాబు రాముడి పాత్రలో కనిపిస్తాడనే వివరాల్ని వెల్లడించారు.అయితే అభిమానులు మాత్రం 'వారణాసి' అసలు కథేంటి అనే అన్వేషణలో పడ్డారు. ఈ నేపథ్యంలో సోషల్‌మీడియాలో అనేక లీకులొస్తున్నాయి. తాజాగా ప్రముఖ హాలీవుడ్ విజువల్ ఎఫెక్ట్స్ సంస్థ 'వారణాసి' కథ గురించి కొన్ని ఆసక్తికరమైన వివరాల్ని అందించింది. అద్భుతశక్తులు కలిగిన త్రేతాయుగం నాటి మహిమాన్విత విశ్వ కళాఖండాన్ని సాధించి, తద్వారా ప్రపంచ ఆధిపత్యాన్ని సాధించాలనే దురాలోచన చేస్తాడు క్రూరుడైన కుంభ (పృథ్వీరాజ్ సుకుమారన్). దాని సాధనకై శివ భక్తుడైన రుద్ర (మహేశ్‌బాబు)ను ఎంచుకుంటాడు. కుంభ (పృథ్వీరాజ్ సుకుమారన్) ఆదేశాల మేరకు టైమ్ ట్రావెల్ చేసి ఆ శక్తిని సాధించేందుకు పూనుకుంటాడు రుద్ర. ఈ క్రమంలో అతను కొన్ని పురాతన రహస్యాలతో పాటు ఓ చీకటి నిజాన్ని తెలుసుకుంటాడు. కుంభ ఓ కుట్రదారుడని, ప్రపంచ ఆధిపత్యం కోసమే తనను ఈ కాలయాత్రకు పురమాయించాడని అర్థం చేసుకుంటాడు.ఈ నేపథ్యంలో రామాయణ కాలంనాటి ఆ కళాఖండాన్ని పొందడానికి రుద్ర ఏం చేశాడు? కుంభ కుట్రల్ని ఎలా ఛేదించాడు? అన్నదే ఈ చిత్ర కథ అని సదరు విజువల్ ఎఫెక్ట్స్ సంస్థ తన కథనంలో పేర్కొన్నది. ఈ వార్తలో నిజమెంతో తెలియదు కానీ..సోషల్‌మీడియాలో మాత్రం తెగ వైరల్ అవుతున్నది. వచ్చే ఏడాది ఏప్రిల్ 7న 'వారణాసి' ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.

Printed published owned by P Venkataramana H No 150/2 Road no 4 Midhani colony injapur abdullapur met mandal Rangareddy dist TS 501510. printed At Kiran< printers H No 150/2 Road No 4 abdullapur met mandal Rangareddy dist Ts 501510.published from Podila Publications editor P Venkataramana RNi No Aptel/ 20011/39851 mobile no 9133399979/7330899979 email. Samajikanews10@gmail.com